ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 20-09- 2026 | సంపుటి: 17, సంచిక: 169, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

### సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు

# శాశ్వత పరిష్కారం

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి 45 రోజుల గడువు

**- జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో త్రిసభ్య కమిటీల ఏర్పాటు**

**- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజాకలం) :

తెలంగాణ నేలకు వెలుగులు పంచేందుకు భూమి పొరల్లోకి దిగి, తమ చెమటను నల్ల బంగారంగా మారుస్తున్న సింగరేణి కార్మికుల సేవలు వెలకట్టలేనివని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణి కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్న తమ ఇళ్ల స్థలాలపై హక్కు పత్రాల కోసం నిరీక్షిస్తున్నాయని, వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికేలా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సింగరేణి బొగ్గు బెల్ట్ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపుతూ, అర్హులైన కుటుంబాలకు హక్కు కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. సింగరేణి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యపై శనివారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి సమయంలో జారీ చేసిన జి. ఓ. నె. 76, పరిగణనలోకి తీసుకొని, భూముల స్వభావం, ప్రభుత్వ/సింగరేణి హక్కులు, ప్రస్తుత నివాస పరిస్థితులు, చట్టపరమైన అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

**45 రోజుల్లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం**

సింగరేణి బొగ్గు బెల్ట్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గౌరవ హైకోర్టు ఆదేశాలకు లోబడి

తరువాయి 2వ పేజీలో...



# హాస్టళ్లలో నిర్లక్ష్యానికి తావులేదు..

## విద్యార్థుల భద్రత, భోజన నాణ్యతపై ప్రత్యేక నిఘా

**కలెక్టర్ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యవేక్షణ : డైట్ అమలులో రాజీ వద్దు**

**విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలి**

**అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలపై ఆరా..**

**పారిశుద్ధ్య సిబ్బందికి సముచిత వేతనాలపై ప్రతిపాదనలు**

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజాకలం) :

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, నాణ్యమైన ఆహారం, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, డైట్ అమలు పకడ్బందీగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో

తరువాయి 2వ పేజీలో...

### పేదల భూములపై

# అక్రమ నిర్మాణాల దందా?

**సాగు భూములు కాస్తా ఇళ్ల స్థలాలుగా ఎలా మారుతున్నాయి?**
**గ్రామ పంచాయతీ అనుమతులు.. రిజిస్ట్రేషన్లతో అసలు కథ నడుస్తోందా?**
**ప్రభుత్వ భూమిలో ఇంటి పర్మిషన్ల వెనుక ప్రజాప్రతినిధుల హస్తం?**
**వరద నీటి ప్రవాహానికి అడ్డుకట్ట పడితే ముప్పు ఎవరికి?**
**విలువైన భూములు సంరక్షిస్తే భవిష్యత్తుకు ఎంతో భరోసా?**

ప్రజా కలం ప్రత్యేకం..



ఐనవోలు, సెప్టెంబర్ 19:-
(ప్రజాకలం ప్రత్యేక కథనం )

పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన భూములు కాలక్రమంలో కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లి విలువైన ఇళ్ల స్థలాలుగా మారుతున్నాయా? అధికారుల పర్యవేక్షణ లోపం, స్థానిక సంస్థల అనుమతులు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలోని లోపాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ భూముల స్వరూపమే మారిపోతుందా? అనే ప్రశ్నలు పున్నెల గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ఐనవోలు మండలం పున్నెల్ గ్రామంలోని సర్వే నంబర్లు 71, 72లో ఉన్న ప్రభుత్వ భూమిని కొన్ని దశాబ్దాల క్రితం పేదలకు వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఆ భూముల్లో వ్యవసాయం చేయకుండా పలుచోట్ల ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, గ్రామ పంచాయతీ నుంచి ఇంటి అనుమతులు, ఇంటి నంబర్లు పొందుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పర్మిషన్ ఉందంటే భూమి హక్కు ఉన్నట్లేనా???**

ఇక్కడే అనలు ప్రశ్న మొదలవుతోంది. ఒక భూమిపై ఇంటి నిర్మాణానికి స్థానిక సంస్థ నుంచి అనుమతి లేదా ఇంటి నంబర్ వచ్చినంత మాత్రాన ఆ స్థలంపై సంపూర్ణ యాజమాన్య హక్కు ఏర్పడుతుందా? ప్రభుత్వ భూమి అయితే దాని స్వభావాన్ని పరిశీలించకుండా నిర్మాణ అనుమతులు ఎలా మంజూరయ్యాయి? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఆరోపణలు నిజమైతే.. ప్రభుత్వ భూమిపై నిర్మాణం ? ఇంటి నంబర్ ? రిజిస్ట్రేషన్ అనే క్రమంలో ప్రక్రియ కొనసాగుతున్నదా? అన్న అంశాన్ని అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**జాతీయ రహదారి పక్కన.. భూములకు కోట్ల విలువ?**

వరంగల్-ఖమ్మం జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో ఈ భూములకు ప్రస్తుతం భారీ మార్కెట్ విలువ ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకప్పుడు పేదల వ్యవసాయ అవసరాల కోసం కేటాయించిన భూములు ఇప్పుడు కోట్ల రూపాయల విలువైన ఆస్తులుగా మారే పరిస్థితి రావడం వెనుక అనలు కారణాలేమిటో వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉంది.

**భూమి విలువ పెరిగిందా.. లేక పర్యవేక్షణ తగ్గిందా?**

పేదల కోసం కేటాయించిన భూమి.. రియల్ ఎస్టేట్‌కు మార్గమైందా? అనే ప్రశ్నలకు అధికారుల సమాధానం కావాలి ఇంటి నంబర్ల వెనుక ఎవరి సంతకాలు??

గతంలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇళ్లకు కొందరు సర్పంచులు ఇంటి నంబర్లు కేటాయించారని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి.అయితే ఈ ఆరోపణలను అధికారులు రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సి ఉంది. ఎప్పుడు ఏ ఇంటికి నంబర్ కేటాయించారు? ఏ ఆధారాలతో పర్మిషన్లు ఇచ్చారు? భూమి హక్కును నిర్ధారించిన పత్రాలు ఏమిటి? ఆ తర్వాత ఆయా స్థలాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయా? అనే అంశాలపై గ్రామ పంచాయతీ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌శాఖలు సమన్వయంతో విచారణ జరిపితేవాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. వరద నీటి మార్గానికీ ముప్పేనా?

ఈ వ్యవహారంలో మరో కీలకమైన అంశం వరద నీటి ప్రవాహం. పున్నెల్ గ్రామం వైపు నుంచి వచ్చే వర్షపు, వరద నీరు ఈ ప్రాంతం మీదుగా ప్రవహిస్తుందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం నిర్మాణాలు పెరుగుతున్న నేపథ్యంలో సహజ నీటి ప్రవాహ మార్గాలు కుంచించుకుపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు వెళ్లే దారికి అడ్డంకులు ఏర్పడితే ఇళ్లు, వ్యవసాయ పొలాలు నీట మునిగే ప్రమాదం లేకపోలేదని స్థానికులు అంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తుగా నీటి ప్రవాహ మార్గాలను గుర్తించి రక్షించాల్సిన అవసరం ఉంది.

**విచారణ జరిగితేనే అసలు నిజం?**

ఇది కేవలం కొందరి భూముల వ్యవహారంగా చూడాల్సిన అంశం కాదు. ప్రభుత్వ భూమి స్వరూపం మారిందా? పేదలకు కేటాయించిన భూములు నిబంధనలకు విరుద్ధంగా

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




### పాలన చేతకాక..

# డైవర్షన్ పాలిటిక్స్

**- హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు**

**- పార్టీ ఫిరాయింపుల సూత్రధారికి సీఎంగా కొనసాగే నైతిక హక్కు లేదు: మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి**



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం)

పాలనపై దృష్టి పెట్టకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు.

తరువాయి 2లో...

# మామునూరు ఎయిర్‌పోర్టు పనులకు టెండర్లు

**- విమానాశ్రయ అభివృద్ధికి వేగంగా అడుగులు**

**-పనుల ప్రారంభానికి రంగం సిద్ధం**

సెప్టెంబర్ 19 వరంగల్ :- (ప్రజాకలం ప్రతినిధి )

మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులను చేపట్టనున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం పనులు ప్రారంభించే అవకాశం ఉంది. మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి పూర్తయితే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు విమాన ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. దీంతో ప్రాంతీయంగా రవాణా, వ్యాపార, పర్యాటక రంగాలకు ఊతం లభించే అవకాశం ఉంది.

AIRPORTS AUTHORITY OF INDIA
DEPARTMENT OF ENGINEERING

TENDER DOCUMENT

| | | | |
|---|---|---|---|
| 1. | Name of work | : | **Development of Warangal Airport. SH- Construction of New Domestic Terminal Building, ATC Tower cum Technical Block, Electric Substation Fire Station, E and M Workshop and miscellaneous associated works at Warangal Airport.** |
| 2. | Estimated Cost | : | **Rs. 213.59 Crores** (excluding GST) (Capital Construction cost **Rs. 178.07 Crores** + O&M and Repair/AICMC cost **Rs. 35.52 Crores**) |
| 3. | Earnest Money | : | **Rs. 6.41 Crores** |
| 4. | Time Period | : | **18 months** (Original Construction) [including **60 days** considered for rain of 02 monsoon seasons] and **Civil & MEP works- O&M for 10 years, Civil & MEP works- AICMC for 08 years post 02 years DLP and AS works- AICMC for 05 years post 02 years DLP.** |
| 5. | Cost of Tender Document | : | **Rs. 11,800/-** (i/c GST ) non refundable |
| 6. | Published Date | : | 14.09.2026 |
| 7. | Bid Document Download/ Sale Start Date | : | 15.09.2026 from 0930 hrs |
| 8. | Clarification start date | : | 15.09.2026 from 0930 hrs |
| 9. | Pre Bid Meeting date | : | 28.09.2026 at Warangal Airport |
| 10. | Clarification end date | : | 05.10.2026 upto 1800 hrs |
| 11. | Bid submission Start Date | : | 06.10.2026 from 0930 hrs |
| 12. | Bid submission End Date | : | 03.11.2026 upto 1800 hrs |
| 13. | Last date and time of submission of original Insurance Surety Bond or BG against EMD, if not paid online on CPP Portal | : | 06.11.2026 upto 1800 hrs |
| 14. | Bid Opening Date (Cover-I) | | 09.11.2026 at 1100 hrs |
| 15. | Date of opening of Financial Bids (Cover-II) | : | 30.11.2026 at 1500 hrs |

### సీఎం ఇలాఖాలో కాంగ్రెస్ పై కల్వకుంట్ల కవిత

# పాంచజన్య శంఖారావం

**నేటి మధ్యాహ్నం 3 గంటలకు కొడంగల్ (కోస్గి)లో పాంచజన్య సంకల్ప సభ**

**ఘనంగా ఏర్పాట్లు చేసిన పార్టీ నాయకులు - కొడంగల్ నుంచి కోస్గి వరకు భారీ ర్యాలీ**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 19:

కొడంగల్ – కోస్గి సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాంచజన్య శంఖారావం పూరించనున్నారు.

తరువాయి 2వ పేజీలో...



## సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యకు

# శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

45 రోజుల్లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధి, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా అవకతవకలు లేదా నిబంధనలకు సంబంధించిన అంశాలు గుర్తిస్తే, అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం వాటిని సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. దశాబ్దాలుగా సింగరేణి ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కు కల్పించడం తమ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

క్యూర్ పరిధిలో 21వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పూర్తి

గత ప్రభుత్వం మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం ప్రారంభించి వదిలేసిన ఇళ్లను మేమెందుకు పూర్తిచేయాలన్న భేషజాలకు పోకుండా ఒక్క క్యూర్ పరిధిలోని 26 ప్రాంతాల్లో 21వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేశామని ప్రకటించారు. శనివారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయం నుంచి రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, వాటర్ వర్క్స్ , విద్యుత్ అధికారులతో హౌసింగ్ సెక్రటరీ వి.పి గౌతమ్‌తో కలిసి మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఈనెల 30వ తేదీలోగా యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఆన్‌లైన్ పోర్టల్‌లో లబ్దిదారుల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. 2బిహెచ్‌కే ఇళ్లు ఉన్న ప్రాంతానికి 5నుంచి 7 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారినే ఎంపిక చేయాలని సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలలో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలపై ప్రత్యేకదృష్టి సారించాలని వాటర్ వర్క్స్ , ఆర్ డబ్ల్యూఎస్ , విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకొని వచ్చేనెలాఖరు లోగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న అనర్హులను తొలగించాలని, ఆ ఇళ్లలో నివసించని వారికి ఫైనల్ నోటీస్ ఇచ్చి రద్దు చేయాలని , అంతేగాక నోటీసులకు స్పందించని వారి ఇళ్లను రద్దుచేసి వారి స్థానంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు.క్యూర్ పరిధిలో ఇంటిస్థలాలు ఉండి అర్హులైన దాదాపు 9వేల మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రిగారు ప్రకటించారు. ఇన్‌ఛార్జి మంత్రులు , స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని ఇందిరమ్మ ఇళ్లకు లబ్దిదారుల ఎంపిక, మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులకు సూచించారు.

## పేదల భూములపై

# అక్రమ నిర్మాణాల దందా?

మొదటి పేజీ తరువాయి...

ఇతర ప్రయోజనాలకు ఉపయోగించబడ్డాయా? నిర్మాణ అనుమతులు నిబంధనలకు అనుగుణంగానే ఇచ్చారా? రిజిస్ట్రేషన్లు ఏ ఆధారాలపై జరిగాయి? అనే ప్రతి అంశంపై క్షేత్రస్థాయి సమగ్ర విచారణ అవసరం. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అధికారిక రికార్డులతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. పేదల కోసం కేటాయించిన భూములు అక్రమ లావాదేవీలకు వేదికగా మారకూడదు. ప్రభుత్వ భూములు కాపాడటం అధికారుల బాధ్యత. వరద నీటి మార్గాలను రక్షించడం ప్రజల భద్రతకు సంబంధించిన అంశం. అందుకే సర్వే నంబర్లు 71, 72పై సమగ్ర రెవెన్యూ విచారణ, నిర్మాణ అనుమతులు–ఇంటి నంబర్ల పరిశీలన, జరిగిన రిజిస్ట్రేషన్లపై ధ్రువీకరణ, అలాగే వరద నీటి ప్రవాహ మార్గంపై సాంకేతిక పరిశీలన చేపట్టాలని పున్నెలు గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిపై నిర్మాణం.. ఇంటి నంబర్.. ఆపై రిజిస్ట్రేషన్ అనే విధానం కొనసాగుతోందన్న ఆరోపణలపై రెవెన్యూ, గ్రామ పంచాయతీ, రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఉంది. వరంగల్–ఖమ్మం జాతీయ రహదారికి ఆనుకుని ఉండటంతో ఈ భూములకు భారీ విలువ ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకప్పుడు పేదల వ్యవసాయ అవసరాల కోసం కేటాయించిన భూములు ప్రస్తుతం కోట్ల రూపాయల విలువకు చేరడంతో వాటిపై అక్రమ నిర్మాణాలు, లావాదేవీలు జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గతంలో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇళ్లకు కొందరు సర్పంచులు ఇంటి నంబర్లు కేటాయించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఎప్పుడు, ఏ ఆధారాలతో ఇంటి నంబర్లు కేటాయించారు? వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిగాయా? అనే వివరాలను అధికారులు బయటపెట్టాల్సి ఉంది.

**వరద నీటి మార్గానికి అడ్డంకులు.. ముంపు ముప్పు**

ఈ భూముల విషయంలో మరో కీలకమైన సమస్య వరద నీటి ప్రవాహం. పున్నెల్ గ్రామం వైపు నుంచి వచ్చే వర్షపు, వరద నీరు ఈ ప్రాంతం మీదుగా ప్రవహిస్తుందని స్థానికులు చెబుతున్నారు. నిర్మాణాలు పెరుగుతున్న కొద్దీ సహజ నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడితే భవిష్యత్తులో ఇళ్లు, పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అందువల్ల సర్వే నంబర్లు 71, 72లోని భూములపై క్షేత్రస్థాయి సమగ్ర విచారణ జరపాలి. భూముల అసలు స్వరూపం, ప్రభుత్వ కేటాయింపులు, ప్రస్తుత ఆక్రమణలు, నిర్మాణ అనుమతులు, ఇంటి నంబర్లు, జరిగిన రిజిస్ట్రేషన్లు అన్నింటినీ రికార్డుల ఆధారంగా పరిశీలించాలి.అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అధికారిక రికార్డులతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. పేదల కోసం కేటాయించిన భూములు అక్రమ లావాదేవీలకు వేదికగా మారకుండా కాపాడటం అధికారుల బాధ్యత. అదే సమయంలో వరద నీటి సహజ ప్రవాహ మార్గాన్ని రక్షించడం ప్రజల భద్రతకు సంబంధించిన అత్యవసర అంశం.

## సీఎం ఇలాఖాలో కాంగ్రెస్ పై కల్వకుంట్ల కవిత

# పాంచజన్య శంఖారావం

### నేటి మధ్యాహ్నం 3 గంటలకు కొడంగల్ (కోస్గి)లో పాంచజన్య సంకల్ప సభ

### ఘనంగా ఏర్పాట్లు చేసిన పార్టీ నాయకులు - కొడంగల్ నుంచి కోస్గి వరకు భారీ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి...

కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే పాంచజన్య సంకల్ప సభకు పార్టీ నాయకులు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. 120 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పుతో భారీ సభా వేదిక ఏర్పాటు చేశారు. వంద మందికి పైగా ముఖ్య నాయకులు సభ వేదిక మీద కూర్చోనున్నారు. సభా ప్రాంగణంలో 10 వేల మంది ప్రజలు కూర్చొనేలా సీటింగ్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత మొదటి సారి కొడంగల్ కు వస్తున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికేలా పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కొడంగల్ నుంచి కోస్గి కాలేజీ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కోస్గి పట్టణంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన తర్వాత కవిత నేరుగా కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంటారు. హైదరాబాద్ శివారుల్లోని అప్పా జంక్షన్ వద్దకు కల్వకుంట్ల కవితకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు ఘన స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి ర్యాలీగా మొయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడ, పరిగి మీదుగా కవిత కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రారంభమయ్యే గడ సింగాపూర్ కు చేరుకుంటారు.. అక్కడ స్వాగతం పలికి అనంతరం కొడంగల్ కు చేరుకుంటారు.. కొడంగల్ నుంచి భారీ ర్యాలీగా కోస్గి కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంటారు. కొడంగల్ కు వస్తున్న కవితకు ఘన స్వాగతం పలికేలా దారి పొడవునా పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కొడంగల్ గడ్డపై శంఖారావం**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కవిత కోస్గి సభ వేదిక పై నుంచి పాంచజన్య శంఖారావం పూరించనున్నారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత జోగులాంబ తల్లి ఆశీస్సులతో పాలమూరు గడ్డపైనే మొదట అడుగు పెట్టిన కవిత.. ఇప్పుడు రెండోసారి అత్యంత కీలకమైన సంకల్పం తీసుకోవడానికి పాలమూరు గడ్డనే ఎంచుకున్నారు. మే 8న షాద్ నగర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ నిర్వహించి అప్పటి వరకు మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తట్టి లేపిన కల్వకుంట్ల కవిత.. ఆదివారం కోస్గి సభ వేదిక పై నుంచి సబ్బండ వర్గాలు సకల జనుల అభివృద్ధి, సాధికారతతో కూడిన బహుజన తెలంగాణ సాధన కోసం తాను తీసుకోబోయే నిర్ణయాలను ప్రకటించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఎలా వంచనకు గురవుతున్నారు.. కృష్ణా జలాల దోపిడీని ఏపీ ప్రభుత్వం ఎంత యథేచ్ఛగా సాగిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు.

**స్వరాష్ట్రాన్ని పరిరక్షించే స్వీయ రాజకీయ శక్తి**

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పరిరక్షించుకునేందుకు స్వీయ రాజకీయ శక్తి ఎందుకు అవసరమో కవిత వివరించనున్నారు. రెండు జాతీయ పార్టీలు ఢిల్లీకి గులాం గిరి చేస్తూ తెలంగాణ ప్రయోజనాలను ఎలా పణంగా పెడుతున్నాయో వివరించనున్నారు. తెలంగాణ సాధన కోసం ఏర్పడిన పార్టీ రాజకీయ పార్టీ సైతం రెండు జాతీయ పార్టీల దారిలోకి వెళ్లడంతో ఫక్తు తెలంగాణ ప్రయోజనాల కోసం గొంతు విప్పే పార్టీ లేకపోవడంతో కవిత తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకగా తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు చేశారు. తెలంగాణ మదర్ బోర్డుగా పని చేసే తమ పార్టీని ఆదరించాలని కోస్గి వేదిక మీది నుంచి ప్రజలను అభ్యర్థించనున్నారు. తమకు అవకాశం ఇస్తే బహుజన తెలంగాణాగా మన రాష్ట్రాన్ని ఎలా సుసంపన్నం చేస్తారో వివరించనున్నారు.

# పాలన చేతకాక.. డైవర్షన్ పాలిటిక్స్

మొదటి పేజీ తరువాయి...

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులకు స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ అంతా రేవంత్‌రెడ్డిదేనని ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌తో కలిసి జీవన్‌రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు కేసులో తెలంగాణ హైకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి అనర్హత వేటు వేయడంతో పాటు అసెంబ్లీ స్థానాన్ని ఖాళీగా ప్రకటించిన నేపథ్యంలో జీవన్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నప్పటికీ రైతులకు నీరు ఎలా అందించాలనే దానిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని జీవన్‌రెడ్డి విమర్శించారు. అన్నారం, సుందిళ్ల పంప్‌హౌస్‌లను వినియోగించుకోవచ్చని ఎన్‌డీఎస్ఏ పేర్కొన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని అందిస్తే మాజీ సీఎం కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ భేషజాలతో పంప్‌ను ఆన్ చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేశారని, ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు అదే స్థాయిలో విద్యుత్ అందించడం లేదని ప్రశ్నించారు. రైతుల సమస్యలపై అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి పరిష్కార మార్గాలు చూపాల్సిన ప్రభుత్వం, వాటిని పక్కదారి పట్టించేందుకు ఇతర అంశాలను తెరపైకి తెస్తోందని ఆరోపించారు. కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల అంశంపై కూడా జీవన్‌రెడ్డి స్పందించారు. ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్‌కు ఉన్న భూమి 67 ఎకరాలేనని చెబుతున్నారు; మరోవైపు ప్రభుత్వం పరిసర భూములపై సమగ్ర పరిశీలనకు ఆదేశించింది. ఈ అంశంపై అధికారిక విచారణ పూర్తయ్యే వరకు భూముల యాజమాన్యంపై తుది నిర్ధారణ చేయాల్సి ఉంటుందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని జీవన్‌రెడ్డి విమర్శించారు. రైతుల సమస్యలు, విద్యుత్ సరఫరా, సాగునీటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని తరలించి రైతులను ఆదుకోవాలని, నిర్దిష్ట సమయాల్లో విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రాజ్యాంగంపై గౌరవం ఉంటే పార్టీ ఫిరాయింపుల అంశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు రేవంత్‌రెడ్డికి నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని గతంలో చెప్పిన రేవంత్‌రెడ్డి, అసెంబ్లీలో 67 ఎకరాల ప్రస్తావన చేయడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని విమర్శించిన వారిపై కేసులు, అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయికి తగిన విధంగా మాట్లాడాలని, నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. పాలన సాగించలేని పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు.

# హాస్టళ్లలో నిర్లక్ష్యానికి తావులేదు..

మొదటి పేజీ తరువాయి...

ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాలు, ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ TGSWREIS, ఎస్టీ గురుకుల విద్యాలయాల సంస్థ TGTWREIS ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, అలాగే దివ్యాంగుల సంక్షేమ శాఖ పరిధిలోని వసతి సదుపాయాలపై ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న భోజనం, డైట్ చార్జీల వినియోగం, నిత్యావసర సరుకుల సరఫరా, వాటి నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్, భవనాల నిర్వహణ, బెడ్డింగ్ తదితర మౌలిక వసతులపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సదుపాయం సక్రమంగా అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో నిర్ధారించుకునేలా పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి సూచించారు. తనిఖీలు కేవలం రికార్డుల పరిశీలనకే పరిమితం కాకుండా, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకునేలా ఉండాలని స్పష్టం చేశారు.

**ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి...**విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా? నాణ్యమైన బియ్యం, పప్పులు, కూరగాయలు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషకాహార పదార్థాలు సక్రమంగా సరఫరా అవుతున్నాయా? వంటశాలల్లో పరిశుభ్రత పాటిస్తున్నారా? అనే అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు.

నిత్యావసర సరుకుల కొనుగోలు, సరఫరా, నిల్వ, వినియోగ ప్రక్రియలను పర్యవేక్షించాలని, నాణ్యతలో లోపాలు గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనారోగ్యానికి గురయ్యే వారికి తక్షణ వైద్య సహాయం అందేలా సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. బాలికల వసతి గృహాల్లో పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని మంత్రి సూచించారు.

సమస్యల పరిష్కారానికి కలెక్టర్ల సహకారం

వసతి గృహాల నిర్వహణలో ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తినప్పుడు విద్యార్థులకు అవసరమైన సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో అందుబాటులో ఉన్న నిధులను నిబంధనల మేరకు వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వంటశాలలు, చిన్నపాటి మరమ్మతులు తదితర అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు అందాల్సిన యూనిఫాంలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, బెడ్డింగ్, ఇతర అవసరమైన సామగ్రి సకాలంలో చేరేలా చూడాలని, సరఫరాలో జాప్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

సిబ్బంది వేతనాలపై ఆరా

వసతి గృహాలు, గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు? వారికి ప్రతి నెలా వేతనాలు సకాలంలో అందుతున్నాయా? వేతనాల చెల్లింపులో ఎక్కడైనా జాప్యం జరుగుతోందా? అనే వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేతనాల చెల్లింపులో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బందికి తక్కువ వేతనాలు అందుతున్నాయంటూ వస్తున్న ఫిర్యాదులపై కూడా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి సముచితమైన వేతనాలు అందించే అంశాన్ని పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ

వసతి గృహాల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. భవనాల స్థితిగతులు, విద్యుత్ వైరింగ్, అగ్నిమాపక భద్రత, తాగునీటి వసతులు, మరుగుదొడ్లు, వంటశాలలు తదితర అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి స్పష్టమైన బాధ్యతను సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. విద్యార్థుల విద్యా పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని, విద్యలో వెనుకబడుతున్న వారిని గుర్తించి ప్రత్యేక బోధన, కౌన్సెలింగ్, అవసరమైన విద్యా సహాయాన్ని అందించాలని మంత్రి పేర్కొన్నారు. విద్యతోపాటు క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

దివ్యాంగుల సంక్షేమంపై సమీక్ష

అనంతరం దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఆ శాఖ పరిధిలోని వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న సేవలు, మౌలిక వసతులు, సిబ్బంది, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయక పరికరాలు, అనుకూల వసతులు, ఇతర సదుపాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి - ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### అత్యవసర పరిస్థితులకు వేగంగా స్పందించాలి: సీఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్, సెప్టెంబర్ 19,

రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులతో వర్షాల నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే వేగంగా స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమాచారం ప్రకారం, రాబోయే మూడు గంటల్లో రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు/ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వరకు ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- 27నరాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయంలో వేడుకలు
- "డిజిటల్ అజెండా, కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" ఈ ఏడాది థీమ్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 19(ప్రజా కలం):

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా



ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక రంగం ప్రాధాన్యత, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. 2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా మరియు కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై ఈ నెల 9న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో తాను పాల్గొన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో వేడుకలను రాయికల్‌లోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం)లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ, పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## ఘనంగా కుంకుమార్చన వేడుక..



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం):వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని టీచర్స్ కాలనీ, నూతన పబ్లిక్ పార్కు లో శ్రీ సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలో పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ సిద్ధి వినాయక మండలి సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## గుల్లకోట గ్రామంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



ఎండపల్లి, సెప్టెంబర్ 19 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని గుల్లకోట గ్రామం లో శనివారం రోజున గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమురయ్య ఆధ్వర్యం లో ఎస్సీ కాలనీ పక్కకు ఉన్న చెత్తను తొలగించి స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యదర్శి కొమురయ్య మాట్లాడుతూ చెత్తను ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో పడేసినట్లయితే చెత్తను పడవేసిన వారిపై ఫైన్ వేయడం జరుగుతుందని. కార్యదర్శి కొమురయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కొమురయ్య, కారోబార్ రామగిరి వెంకటేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య..

మల్లాపూర్, సెప్టెంబర్ 19 (ప్రజా కలం ప్రతినిధి):

మద్యానికి బానిసై, డబ్బులు లేక మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామంలో వెలుగుచూసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త ధామ్



రాజ్ పల్లి గ్రామానికి చెందిన గడ్డల పెద్ద లింబాద్రి (62) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన ఆయన మద్యం కోనం డబ్బులు ఇవ్వాలని కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. శుక్రవారం భార్యతో కలిసి తోటకు వెళ్లిన సమయంలో మద్యం కోసం డబ్బులు అడగగా ఆమె వద్ద లేవని చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. శనివారం ఉదయం గ్రామంలోని మరో ఇంటి రేకుల షెడ్డు దూలానికి లుంగీతో ఉరి వేసుకుని ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. కుటుంబ సభ్యులు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతుని కుమార్తె బండి అంజమ్మ ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

# గణేశ్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు -కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా కలం) గణేశ్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్‌తో కలిసి జగిత్యాలలోని చింతకుంట చెరువు, కోరుట్లలోని పెద్దవాగు, మెట్‌పల్లిలోని వట్టి వాగు నిమజ్జన ప్రాంతాలను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జన ఘాట్‌ల వద్ద తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాటు చేస్తున్నామని, నిమజ్జన ప్రాంతాల్లో స్థానిక గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. శోభాయాత్ర మార్గాల్లో ఇతర శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగం, బాణాసంచా కాల్చడం వంటి వాటికి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి, చట్ట నిబంధనలకు లోబడి వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, సామరస్య పూర్వకంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

- శాంతియుతంగా శోభాయాత్ర లు నిర్వహించాలి - భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి చింతకుంట చెరువు వద్ద ఏర్పాట్ల పరిశీలన

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం):

భక్తి శ్రద్ధలతో జగిత్యాల పట్టణంలో ఈ నెల 23, 24వ తేదీలలో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు,



అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, తహసీల్దార్ రాం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు

- కోరుట్ల పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం)

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను ఎస్పీ సమీక్షించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రజలకు అందుతున్న పోలీస్ సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని ఎస్పీ అన్నారు. పాత నేరస్తుల కదలికలను నిరంతరం గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పీ వెంట కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శ్యామ్ రాజ్ ఉన్నారు.

# మహాత్మ జ్యోతిరావ్ ఫూలే స్కూల్ ని ఆకష్మిక తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం):-

మెట్ పల్లి మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అరుణ్ కుమార్ శనివారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావ్ పూలే బాలుర హాస్టల్, బీర్పూర్ ఎట్ మెట్ పల్లిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న కిచెన్, బాత్రూం, స్టోర్ రూమ్, తరగతి గదులు మరియు వసతి రూములను ఆకస్మికంగా తనిఖీ చేసి, హాస్టల్లో ఉన్న అపరిశుభ్రత మరియు అసౌకర్యాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేసిన వివిధ సమస్యలపై నోట్ ప్యాడ్ రాసుకున్నారు. విద్యార్థులకు కనీస వసతులు, సౌకర్యాలు కూడా లేకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేస్తూ, హాస్టల్లో నెలకొన్న పరిస్థితులపై త్వరలోనే జిల్లా, రాష్ట్ర ఉన్నత అధికారులకు నివేదిక పంపి విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సలహాలు, సూచనలు తో కూడిన ప్రిన్సిపల్ దీకొండ వాణి ఇచ్చిన వినతి పత్రం స్వీకరించారు. ప్రస్తుత స్కూల్ బిల్డింగ్ ని మరుతి నగర్ లోని ఖాళీగా ఉన్న స్కూల్ బిల్డింగ్ లోకి మార్చడానికి ప్రయత్నిస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కల్చరల్ కార్యదర్శి కాజీపేట స్రవంతి, లోక్ అదాలత్ మెంబెర్ వడ్డేపల్లి శ్రీనివాసన్, న్యాయవాదులు వెంకట నరసయ్య, దయాకర్ వర్మ, భానుమూర్తి, తోగిటి రాజశేఖర్, ఎలుముల రాంబాబు, గజభీంకర్ వెంకటేష్ ఉన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుల నియామకం



ధర్మారం, సెప్టెంబర్ 19 : ( ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని బొమ్మరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బొల్లి నందయ్యను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు గా నియమిస్తూ ఆ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు లంక సదయ్య శనివారం రోజున పెద్దపల్లి లో నియామక పత్రాన్ని నందయ్యకు అందించారు. ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల లో అంబేద్కర్ సంఘం కమిటీలు వేసి సంఘం బలోపేతానికి కృషి చేయాలని లంక సదయ్య సూచించారు. అనంతరం బొల్లి నందయ్య మాట్లా డుతూ నాపై నమ్మకం తో మండల అధ్యక్ష బాధ్యతల ను అప్పగించిన జాతీయ, రాష్ట్ర, మండల శాఖ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా అంబే డ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం, సీనియర్ నాయకులు పెరుక బానేష్, ఆరుముల్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేటలో ఘనంగా పోషణ మాసం వేడుకలు

మల్లాపూర్, సెప్టెంబర్ 19 (ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ, గ్రామ కార్యదర్శి సురేష్, ఎంఎల్‌హెచ్‌పీ శైలజ, ఏఎన్‌ఎం కోమల, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సంధ్యారాణి, జమున, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌నగర్ పాఠశాలలో నో బ్యాగ్ డే

మల్లాపూర్, సెప్టెంబర్ 19 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని హుస్సేన్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల భారం లేకుండా వివిధ సృజనాత్మక, విద్యా సంబంధిత కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వయంగా టీ.ఎల్.ఎం.లను తయారు చేసి వాటి ద్వారా ఆసక్తికరంగా బోధన అందించారు.అదేవిధంగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యసన సామర్థ్యంపై తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల-తల్లిదండ్రుల సమన్వయం అవసరమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రవీణ, కీర్తన, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ పేరెంట్‌కు సన్మానం



మల్లాపూర్, సెప్టెంబర్ 19 (ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండలం లోని మొగిలిపేట ఎంపీపీఎస్‌లో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ, చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపిన తల్లిదండ్రుల్లో ఒకరిని 'ఉత్తమ పేరెంట్'గా ఎంపిక చేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంటల సర్వేకు రైతులు సహకరించాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి కడారి ప్రశాంత్

పెద్దపల్లి:సెప్టెంబర్ 19:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) వ్యవసాయ శాఖ చేపట్టిన డిజిటల్ పంటల సర్వే ప్రక్రియకు రైతులందరూ సహకరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి కడారి ప్రశాంత్ కోరారు.శనివారం మండలంలోని మారేడుగొండ గ్రామంలో ఆయన క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా సాగు భూములను సందర్శించిన ఏఈఓ,వాలంటీర్లు మొబైల్ అప్లికేషన్ ద్వారా చేపడుతున్న జియో ట్యాగింగ్ విధానాన్ని,సాగు వివరాల నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ప్రతి ఎకరా భూమిని పక్కాగా రికార్డు చేయాలని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.రైతుల సమక్షంలో నమోదు చేసిన పూర్తి వివరాలు తక్షణమే వారి మొబైల్ నంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా చేరుతాయని,అందులోని సాగు విస్తీర్ణం,పంట రకం లేదా సర్వే నంబర్లలో ఏమైనా పొరపాట్లు ఉంటే సందేశం వచ్చిన 72 గంటల వ్యవధిలోనే తన దృష్టికి తీసుకెళ్లి సవరణలు చేసుకోవాలని సూచించారు.గడువు దాటితే రికార్డుల్లో మార్పులు చేయడం సాధ్యపడదని స్పష్టం చేస్తూ,సర్వే విజయవంతానికి వాలంటీర్లకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.



ప్రజా కలం
ఆదివారం, సెప్టెంబర్ 20, 2026

# పొంచి ఉన్న హిమముంపు

హిమాలయాలు ఒక విశాలమైన సహజ జల వ్యవస్థ. దీని కారణంగా ప్రవహిస్తున్న నదులు దక్షిణాసియాలోని వందల మిలియన్ల కొద్ది ప్రజలకు జీవనాధారంగా ఉన్నాయి. హిమానీనదాలు వేగంగా కరుగుతుండటం, అలా కరిగిన నీటితో ఏర్పడిన సరస్సులు, అస్థిరంగా మారుతుండటం, మరోవైపు పర్వత ప్రాంతాలపై పర్యవేక్షణాలోపం కారణంగా హిమాలయాలు ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయని తాజా పరిశోధన తెలిపింది.నేపాల్, టిబెట్‌లో 1,300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి, భారీ విధ్వంసం సంభవించిన వరదల తర్వాత ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. హిమాలయ పర్యావరణ వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల కారణంగా ఏ స్థాయిలో ముప్పు పెరుగుతోందో ఈ పరిశోధనా ఫలితాలు తెలిపాయి.గ్లోబల్ కస్సల్టెన్సీ సిస్టమిక్ రిపోర్ట్ ప్రకారం, హిమాలయాల్లోని హిమానీనదాలు దశాబ్దం కిందటితో పోలిస్తే ఇప్పుడు 65 శాతం వేగంగా ద్రవ్యరాశిని కోల్పోతున్నాయి. ఈ నివేదికను ఇంటిగ్రేటెడ్ మౌంటైన్ ఇనిషియేటివ్ రూపొందించింది. దీనికి ఐసీఐఎంవోడీ, జీబీ పంత్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్ సాంకేతిక సహకారం అందించాయి.హిమాలయ-కారాకోరం ప్రాంతంలో 40వేల హిమానీనదాలు ఉన్నట్లు అంచనా వేయగా, వాటిలో కేవలం 21 హిమానీనదాలను మాత్రమే నిరంతరం,సమగ్రంగా పర్యవేక్షిస్తున్నారని రిపోర్టు చెబుతోంది. ఈ పర్యవేక్షణ లోటు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే హిమాలయాల భౌగోళిక స్వరూపం వేగంగా మారిపోతోంది.హిమానీనదాలు కరిగి వెనక్కి తగ్గుతున్న కొద్దీ, వాటి వెనుక పెద్ద పెద్ద సరస్సులు ఏర్పడుతున్నాయి. వీటిని రాళ్లు, మంచుతో కూడిన అస్థిరమైన సహజ అడ్డంకులు నిలువరించి ఉంచుతున్నాయి. సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పెర్మాఫ్రాస్ట్ , అంటే శాశ్వతంగా గడ్డకట్టిన నేల క్రమంగా కరిగి అస్థిరంగా మారుతోంది. ఎత్తైన పర్వత వాలు కూడా బలహీనపడుతోంది. దీని వల్ల ఒక ప్రమాదం మరో ప్రమాదానికి దారితీసే అవకాశం పెరుగుతోందని ఈ రిపోర్టు చెబుతోంది. ఈ ముప్పు స్థాయి ఎంత ఉంటుందో భారత్ వద్ద ఇప్పటికే ఆధారాలు ఉన్నాయి.భారత్ భూభాగంలో సుమారు 18 శాతం హిమాలయ ప్రాంతమే ఉన్నప్పటికీ, దేశంలో సంభవించే విపత్తుల్లో దాదాపు 35 శాతం ఈ ప్రాంతంలోనే జరుగుతున్నాయని నివేదిక చెబుతోంది. 2025లో భారత హిమాలయ ప్రాంతంలోని అధికప్రమాదం ఉన్న 189 హిమానీనద సరస్సులపై నిర్వహించిన శాస్త్రీయ అంచనా తర్వాత వాటిల్లో 56 సరస్సులను 'అత్యంత ప్రమాదకరమైనవిగా' వర్గీకరించినట్టు జూలైలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. భారత హిమాలయ నదీ పరివాహక ప్రాంతాల్లో 10 హెక్టార్లకు పైగా విస్తీర్ణం ఉన్న 2,485 హిమానీనద సరస్సులను కేంద్ర జల సంఘం పర్యవేక్షిస్తోందని ప్రభుత్వం వెల్లడించింది.సహజ ఆనకట్టలను బద్దలుకొట్టుకుని కొట్టి హిమానీనదాలుఒక్కసారిగా పొంగిపొర్లితే ఎంతటి విధ్వంసం జరుగుతుందో హిమాలయాలు ఇప్పటికే చవిచూశాయి.2023లో హిమానీనద సరస్సు ఉప్పొంగి వచ్చిన వరదల కారణంగా సిక్కింలో కనీసం 70 మంది చనిపోయారు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. 2021లో ఇలాంటి విపత్తు కారణంగా రిషిగంగా, ధౌలిగంగా లోయల్లో భారీ వరదలు సంభవించి 200 మందికిపైగా మరణించారు.అయితే హిమాలయాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం ఇలాంటి భారీ వరదలకే పరిమితం కాలేదు.ఈ శతాబ్దం మధ్య నాటికి చాలా హిందూ కుష్ హిమాలయ నదీ పరీవాహక ప్రాంతాల్లో 'పీక్ వాటర్' ఏర్పడుతుందని ఐసీఐఎంఓడీ పేర్కొంది. అంటే, హిమానీనదాలు కరిగే కొద్దీ నదుల్లోకి చేరే నీటి పరిమాణం ఒక దశలో గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఆ తర్వాత హిమానీనదాలు మంచు ద్రవ్యరాశిని కోల్పోతూ పోవడంతో ఆ నీటి ప్రవాహం క్రమంగా తగ్గడం మొదలవుతుంది.హిమాలయాలపై ఆధారపడటం వల్ల ఆర్థికంగా ఎంత ప్రమాదకరమో ఈ కొత్త పరిశోధన స్పష్టం చేస్తోంది.హిమాలయాల నుంచి లభించే నీరు భారత జీడీపీలో దాదాపు 20 శాతానికి ఆధారంగా ఉందని నివేదిక అంచనా వేసింది. గోధుమ, వరి, టీ సాగుతో పాటు జలవిద్యుత్, తీర్థయాత్రల ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు ఈ నీరే కీలకంగా ఉందని తెలిపింది."హిమాలయాలు మన భూమికి మూడో ధ్రువం లాంటివి, ఆర్కిటిక్ లేదా అంటార్కిటికా ధ్రువంలా కాకుండా ఇక్కడ కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు" అని ఆర్థికవేత్త లార్డ్ నికోలస్ స్టెర్న్ అన్నారు.ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీలకమైన మౌలిక వసతులతో ముడిపడి ఉంది," అని ఆయన అన్నారు. అయితే వాటికి ఆధారంగా ఉన్న పర్యావరణ వ్యవస్థ "పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయే కీలక దశకు చేరువవుతోంది" అని ఆయన హెచ్చరించారు.హిమాలయల్లో హిమానీ నదాల కరుగుదలకు బాక్ కార్బన్ దాదాపు మూడోవంతు కారణమని సిస్టమ్ఐక్యూ పరిశోధన అంచనా వేసింది. ఇందులో అధిక భాగం మైదాన ప్రాంతాల్లోని ఇటుక బట్టీల నుంచి వెలువడుతోంది. మంచు, హిమానీనదాలపై పేరుకునే ఈ మసి ఎక్కువ నూర్యకాంతిని గ్రహించడం వల్ల అవి మరింత వేగంగా కరుగుతాయి.ప్రపంచవ్యాప్తంగా వెలువడే గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలతో పోలిస్తే, బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం భారత్, పొరుగు దేశాలు నేరుగా చర్యలు తీసుకోగల అంశం అని నివేదిక పేర్కొంది."హిమాలయాలు ఒక కీలక మలుపు దశకు చేరుకుంటున్నాయి. లక్షలాది మంది ప్రజల ప్రాణాలు, జీవనోపాధి ఇప్పుడు ప్రమాదంలో ఉన్నాయి," అని సిస్టమ్ఐక్యూ సీనియర్ డైరెక్టర్, నివేదిక ప్రధాన రచయిత అరుషి చోప్రా అన్నారు. "హిమానీనదాలు పదేళ్ల క్రితం కంటే ఇప్పుడు మరింత వేగంగా కరుగుతున్నాయి" అన్నారు. బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం, హిమానీనదాల పర్యవేక్షణను పెంచడం, ముందస్తు ప్రమాద హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచడం, కొండ ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని మార్చడం వంటివి ఉన్నాయి.విపత్తును ఎదుర్కొనే సన్నద్ధతను పెంచడం నివేదిక సూచించిన ప్రధానమైన లక్ష్యాల్లో ఒకటి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం నుంచి కీలకమైన నిర్మాణాలు దెబ్బతినకుండా కాపాడటం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాలు ముందే నిర్ణయించుకోవాలని పేర్కొంది.మరో ముఖ్యమైన సూచన పర్యటకంపై పునరాలోచన. భారత హిమాలయ ప్రాంతంలో ఏడాదికి దాదాపు 40 కోట్ల పర్యటక సందర్శనలు నమోదవుతున్నాయి. పర్యటకుల సంఖ్యను వీలైనంతగా పెంచడమే లక్ష్యంగా కాకుండా, పర్యటకం ద్వారా వచ్చే విలువ స్థానికంగానే మిగిలి, తిరిగి ఆ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడేలా విధానాన్ని మార్చాలని పరిశోధకులు సూచిస్తున్నారు. హిమాలయాల్లో ఎదురయ్యే ప్రమాదాలు రానురాను మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని ఐసీఐఎంఓడీ డైరెక్టర్ జనరల్ పెమా గ్యామ్‌ట్సో తెలిపారు."హిమానీనదాలు కరిగిపోతున్నాయి. శాశ్వతంగా గడ్డకట్టిన నేల, ఎత్తైన కొండ వాలు ప్రాంతాలు మరింత అస్థిరంగా మారుతున్నాయి. దీని వల్ల దిగువ ప్రాంతాల్లోని ప్రజలు, అక్కడి మౌలిక సదుపాయాలు కూడా ఒకదానితో ఒకటి ముడిపడిన వరుసగా సంభవించే ప్రమాదాల బారిన పడే ముప్పును ఎదుర్కొంటున్నారు" అని చెప్పారు.ఈ ప్రమాదాలకు హిమాలయాలపై గీసిన దేశ సరిహద్దులు అడ్డుకావు. ఇలాంటి విపత్తులు "జాతీయ సరిహద్దులను పట్టించుకోవు. ఏ ఒక్క దేశం వాటిని ఒంటరిగా ఎదుర్కోలేదు" అని గ్యామ్‌షో అన్నారు.అందుకే సరిహద్దులు దాటి పర్యవేక్షణ, ప్రమాదాల సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం, విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచేందుకు సంయుక్తంగా పెట్టుబడులు పెట్టడం అత్యవసరంగా మారాయి.

# గణ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
## - దాతలకు, నాయకులు, ప్రముఖులకు జ్ఞాపికల అందజేత



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం):-

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్ లో గణ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆడంబరంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామానికి చెందిన కొంపల్లి మహేందర్ రావు-కవిత దంపతుల ప్రథమ పుత్రుడు హర్షిత్ అన్నప్రసాద వితరణకు విరాళం అందించారు. వారి సహకారంతో గణ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదం చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులతో సందడిగా వినాయక మండపం..**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కళానగర్ వినాయక మండపం భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుంచే భక్తులు మండపానికి చేరుకుని స్వామివారికి పూజలు, హారతులు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

**దాతలకు జ్ఞాపికల అందజేత...**

ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న దాతలు, నాయకులు, ప్రముఖులను గణ మిత్ర కమిటీ సభ్యులు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణ మిత్ర కమిటీ సభ్యులు వన్నెల రాకేశ్, పాలెం విక్రమ్, కంఠం శివ చరణ్,వన్నెల.సాయి కుమార్,వంగరి నిథిశ్ ,రాజారపు అరుణ్,సొడల సాయికృష్ణ, గోలి సందిఫ్, బత్తిని సాయి కీరణ్ భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా వినాయక నిమజ్జనాన్ని పూర్తి చేయాలి

## సెప్టెంబర్ 23న వినాయక నిమజ్జనాలు ముగించాలి - పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి



పెద్దపల్లి,సెప్టెంబర్ 19:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) గణేష్ నిమజ్జనం మరియు శోభాయాత్రలను సాంస్కృతిక కార్యక్రమాలతో,సాంప్రదాయబద్ధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి పిలుపునిచ్చారు.నిమజ్జన ఏర్పాట్లపై పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు,వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవ కమిటీలు,ప్రజలు పోలీసుల భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. నిమజ్జన రోజు మధ్యాహ్నంలోగా పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను పూర్తిచేసుకుని, ప్రజలందరూ వీక్షించే విధంగా శోభాయాత్రను ప్రారంభించాలని నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. శోభాయాత్రను అనుమతించిన సమయానికే ప్రారంభించి,నిర్ణీత సమయానికి ముగించాలని తెలిపారు. ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని,పరిమితికి మించి శబ్దాలు పెట్టకూడదని స్పష్టం చేశారు.అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలకు దారి దొరికేలా ప్రతి మండలి తరపున స్వచ్ఛంద సేవకులను నియమించుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు.ఎత్తైన వాహనాల విషయంలో విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. అనంతరం అధికారులు మినీ ట్యాంక్‌బండ్ నిమజ్జన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భక్తులు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా బారికేడింగ్,విద్యుత్ దీపాల ఏర్పాటు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.ముఖ్యంగా నిమజ్జనాల చెరువుల వద్ద అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్‌లతో పాటు వైద్యులను,గజ ఈతగాళ్లు,అగ్నిమాపక శకటాన్ని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.పట్టణంలోని అన్నీ వినాయకులను సెప్టెంబర్ 23నే నిమజ్జ కార్యక్రమాన్ని ముగించాలని ఉత్సవ కమిటీ సభ్యులకు,మండపాల నిర్వాహకులు డిసిపి సూచించారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా ప్రజలు,భక్తులు పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని డీసీపీ కోరారు.ఈ సమావేశంలో ఏసీపీ జి.కృష్ణ,సీఐ ప్రవీణ్ కుమార్,మండల రెవెన్యూ అధికారి రాజయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎస్సైలు కే.నరేష్,జే.నరేష్ తోపాటు పాటు రెవెన్యూ,మున్సిపల్,విద్యుత్,ఇరిగేషన్, మత్స్య,వైద్య ఆరోగ్య,ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు,ఉత్సవ కమిటీ సభ్యులు,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# భూ విక్రయ కమిషన్ రచ్చ

## - రూ. 5 లక్షల బకాయి చెల్లించకుండా వేధింపులు
## - నాకు కొలిపాక శ్రీనివాస్ తో ప్రాణహాని ఉంది
## - రక్షణ కల్పించి న్యాయం చేయాలని అధికారులకు
## - విజ్ఞప్తి-బాధితుడు గాజుల నాగభూషణం



పెద్దపల్లి,సెప్టెంబర్19:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

భూమి విక్రయానికి సంబంధించిన రూ. 5 లక్షల కమిషన్ బకాయిలు చెల్లించకపోగా, తప్పుడు ఎస్సీ,ఎస్టీ కేసులతో తనపై ఒత్తిడి తెస్తూ కొలిపాక శ్రీనివాస్ ఆయన అనుచరులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని బాధితుడు గాజుల నాగభూషణం నంచలన ఆరోపణలు చేశారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగభూషణం మాట్లాడుతూ ఆరేపల్లి శారదకు చెందిన భూమి అమ్మకంలో తాను మధ్యవర్తిగా ఉండి విక్రయం పూర్తి చేశానని నాగభూషణం తెలిపారు.అయితే తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమిషన్‌ను కొలిపాక శ్రీనివాస్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొలిపాక శ్రీనివాస్‌తో తనకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు లేవని ప్రచారం చేయడం అబద్ధమని కొట్టిపారేశారు.ఈ సందర్భంగా జూన్ నెలలో శ్రీనివాస్ పంపిన రూ. 50 వేలు,ఆగస్టు12న కొలిపాక చిరంజీవి పంపిన రూ. 40 వేలు,ఆగస్టు14న రెండు విడతల్లో రూ. 30 వేల చొప్పున ఆన్‌లైన్ ద్వారా తన ఖాతాకు నగదు బదిలీ అయిన బ్యాంక్ రశీదులు,స్క్రీన్ షాట్లను ఆయన మీడియాకు చూపించారు.సెప్టెంబర్ 17న జరిగిన మీడియా సమావేశంలో కొలిపాక శ్రీనివాస్ అనుచరులు అరపెల్లి శారద, దయ్యాల శివలు నాగభూషణం ఎవరో తమకు తెలియదని బొకాయించారని పేరొన్నారు.అయితే అదే సమావేశంలో కుక్క కనకరాజు మాట్లాడుతూ నాగభూషణంకు రావాల్సిన కమిషన్ డబ్బులు పూర్తిగా ఇచ్చేశామని చెప్పారని గుర్తుచేశారు.పరిచయమే లేని వ్యక్తికి కమిషన్ డబ్బులు ఎలా అందజేశారో సమాధానం చెప్పాలి అని నాగభూషణం ప్రశ్నించారు. ఈ భూమి వివాదాలు,ఎస్సీ,ఎస్టీ కేసు విషయాలను బయటకు చెప్పకుండా నోరు మూయించేందుకే కొలిపాక శ్రీనివాస్ స్వయంగా తన ఇంటికి వచ్చి పూజలు చేసి ఉచితంగా బోరింగ్ వేయించారని ఆరోపించారు.తాను చెబుతున్న విషయాలన్నీ అక్షరసత్యాలని, తన ఇద్దరి పిల్లలపై ఒట్టు వేసి కులదైవమైన పోషమ్మ గుడిలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని నాగభూషణం స్పష్టం చేశారు.నిజాయితీ ఉంటే కొలిపాక శ్రీనివాస్ కూడా వారి కులదైవమైన పెద్దమ్మ గుడిలో తన పిల్లలపై ప్రమాణం చేయగలరా అని సవాలు విసిరారు.ప్రస్తుతం కొలిపాక శ్రీనివాస్ తోపాటు ఆయన అనుచరుల నుంచి తనకు తీవ్ర ప్రాణహాని ఉందని నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్,డీసీపీ,ఏసీపీ తదితర ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తనకు రక్షణ కల్పించాలని,తనకు రావాల్సిన కమిషన్ బకాయిలు రూ. 5 లక్షల ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రహదారిపై గుంతల పూడిచివేత

## - ఇబ్రహీంపట్నం సర్పంచ్ బద్దం గోపి..



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 ( ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం వర్షకొండ రెండు వరుసల ప్రధాన రహదారిపై పలుచోట్ల బారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు స్థానికులు ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ బద్దం గోపి దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామపంచాయతీ నిధులతో ఇబ్రహీంపట్నం వర్షకొండ గ్రామాల మధ్య ప్రధాన రహదారి పై గుంతలు పూడిచి వేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, తీగల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో వెల్మ కార్పొరేషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం): మెట్ పల్లి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కొలువుదీరిన గణనాథుడిని తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం ఆహ్వానం మేరకు మండపానికి విచ్చేసిన నర్సింగరావుకు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ చైర్మన్లు, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మెట్‌పల్లి, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ కుటుంబ సభ్యులను పరామర్శ

## -పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



ఎండపల్లి, సెప్టెంబర్ 19 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని గుల్లకోట గ్రామం లో ?ఇటీవల బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సింహాచలం జగన్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేష్ శనివారం రోజున పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శోకసంద్రం లో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జగన్ ఆత్మహత్యకు పాల్పడి మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి, విచారానికి గురిచేసిందన్నారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండా లని భరోసాను ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా కింద ఆర్థిక సహాయాన్ని అంద జేశారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, గుల్లకోట మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప-తిరుపతి, సీనియర్ నాయకులు కల్వాల గంగాధర్ రావు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, ఉద్యమకారులు, సీనియర్ పార్టీ నాయకులు పడిదం నారాయణ, చుంచు మల్లేశం, పడిదం వెంకటేష్, రామగిరి మల్లేష్, దుర్గం కృష్ణ, అరెల్లి బాబా రాజు, భూసారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల జిల్లా//ప్రజాకలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విచారణలు పూర్తైన కేసులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైతే సెలవు రోజుల్లోనూ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ తహసీల్దార్‌తో కలిసి ముల్లల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి హామ్లెట్ సందర్శించి రీ-సర్వే ప్రక్రియ ప్రారంభంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పరిశీలించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వేకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సమన్వయంతో చేపట్టి, ప్రక్రియను సక్రమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో రాజీవ్ సేనా ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాకలం):పట్టణంలోని రాజీవ్ సేనా ఆధ్వర్యంలో శనివారం అన్నప్రసాద కార్యక్రమా న్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున హాజరై ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ నవీన్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు కౌన్సిలర్లు బత్తుల నరేష్, మసూల ప్రవీణ్, తదితర ప్రముఖ నాయకులు, రాజీవ్ సేనా యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకారాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు. రాజీవ్ సేనా యువకులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం నిర్వాహకులు అందరికీ భోజనాలు వడ్డించి, ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో స్థానికులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం




## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

పెద్దపల్లి,సెప్టెంబర్ 19: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మిషన్ బాల సురక్ష-శిక్షా,న్యాయ 2026 లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిల్లల హక్కులపై వన్ డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల,అదనపు జిల్లా అదనపు న్యాయమూర్తి కుంచం స్వప్న రాణి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్,డీసీపీ రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత,రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ,విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయని తెలిపారు.పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలల్లో ఉపాధ్యాయులతో గడుపుతారని,కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులతో పంచుకోలేని సమస్యలను కూడా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు.చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు పిల్లలను రక్షించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.పిల్లలపై నేరాలకు పాల్పడే వారిలో ఎక్కువ మంది వారికి తెలిసినవారే ఉండే అవకాశం ఉన్నందున,పిల్లల భద్రత విషయంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి**

పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడిక,రక్షణ,భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని జిల్లా జడ్జి తెలిపారు.బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం గురించి, బాలురు,బాలికలకు లభించే చట్టపరమైన రక్షణలు,న్యాయపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు అకస్మాత్తుగా మౌనంగా ఉండటం,చురుగ్గా లేకపోవడం వంటి ప్రవర్తనా మార్పులను ఉపాధ్యాయులు గుర్తించాలని తెలిపారు.పిల్లల సమస్యలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం ద్వారా వారిని రక్షించవచ్చన్నారు.పాఠశాలల్లో పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని,విద్యార్థుల స్నేహితుల వలయాన్ని కూడా గమనించాలని సూచించారు.పిల్లలతో శరీర మార్పులు, లైంగిక అంశాలు,మంచి స్పర్శ-చెడు స్పర్శ వంటి అంశాలపై తల్లిదండ్రులు ఇంటి నుంచే చర్చించి, వారికి అవసరమైన భద్రతా సూత్రాలను నేర్పించాలని తెలిపారు.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక స్థితిని కూడా గమనించాలని,కార్యక్రమంలో పొందిన అవగాహనను తమ పాఠశాలల్లోని తోటి ఉపాధ్యాయులకు కూడా విస్తరించాలని సూచించారు.

**మాదకద్రవ్యాల నివారణపై అప్రమత్తంగా ఉండాలి -డీసీపీ భూక్య రాంరెడ్డి**

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని డీసీపీ రాంరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో 6, 7, 8వ తరగతుల విద్యార్థుల్లో కూడా కొన్ని రకాల వ్యసనాల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన సంకేతాలు,అనుమానాలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు 112 నంబర్‌కు సమాచారం అందించి అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా తీసుకుని,పాఠశాలలకు వెళ్లిన అనంతరం తోటి ఉపాధ్యాయులకు కూడా బాలల హక్కులు, రక్షణ,పోక్సో చట్టం,మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని డీసీపీ కోరారు.

**జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ పోస్టర్ ఆవిష్కరణ**

అనంతరం సాధన సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ పోస్టర్‌ను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచల ఆవిష్కరించారు. బాలల హక్కులు,వారి రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం,జిల్లా విద్యాశాఖ అధికారి వి.హన్మంతు,గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత,డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్,లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత,న్యాయ,పోలీస్,విద్యాశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



పెద్దపల్లి: సెప్టెంబర్ 19:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన తాండ్ర అక్షిత రాణి అకాల మరణం చెందారనే వార్త స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష రేగడి మద్దికుంటలోని వారి నివాసానికి చేరుకుని,భౌతికకాయానికి నివాళులర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి,వారిని ఓదార్చుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ గతో పాటు రంజిత్,రాహుల్, మాలిక్,స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ కోతలపై రైతుల ఆగ్రహం

### - సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన ఏక్లాస్‌పురం, దేవబండ రైతులు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):

విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏక్లాస్‌పురం, దేవబండ గ్రామాల రైతులు శనివారం ఐజ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఇప్పటికే వర్షాలు లేక వర్షాధార పంటలు ఎండిపోతున్నాయని, బోర్ల కింద సాగు చేసిన పంటలను అయినా కాపాడుకుందామంటే విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, తమ గ్రామాలకు రోజుకు సుమారు 7 గంటలు మాత్రమే విద్యుత్ అందుతోందని ఆరోపించారు. విద్యుత్ కోతల కారణంగా బోర్ల కింద సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడేందుకు విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయాలని డిమాండ్‌చేశారు. రైతుల ఆందోళన నేపథ్యంలో స్థానిక విద్యుత్ శాఖ ఏఈ చెన్నయ్య వారితో మాట్లాడారు. పై అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రైతులకు అందాల్సిన 10 గంటల విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురువ నాగన్న, మాజీ సర్పంచ్ కోడెల తిమ్మప్ప, వార్డు సభ్యులు, ఏక్లాస్‌పురం, దేవబండ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతుల ఆగ్రహంతో వెనుదిరిగిన కాంగ్రెస్ నేత కారు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):ధరూర్ మండలం పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి కుడి కాల్వకు సాగునీటి విడుదలను అకస్మాత్తుగా నిలిపివేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీరు అందక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం గద్వాల జిల్లా కేంద్రంలో రోడ్డెక్కి నిరసన చేపట్టారు.రైతులు గంటల తరబడి నిరసన కొనసాగిస్తున్న సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి కారు అక్కడికి వచ్చింది. నిరసనలో ఉన్న రైతులు కారును అడ్డుకోవడంతో డ్రైవర్ కారును వెనక్కి తిప్పుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో నిరసన ప్రదేశంలో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కుడి కాల్వకు సాగునీటి విడుదలను వెంటనే పునరుద్ధరించి పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి కసరత్తు

### - సెప్టెంబర్ 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ.. నవంబర్ 6 వరకు గడువు

### - డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను డీనోవో పద్ధతిలో కొత్తగా రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2027 మార్చిలో ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కానున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 28న ప్రజా ప్రకటన జారీ చేయడంతో పాటు, అక్టోబర్ 15, 25 తేదీల్లో వార్తాపత్రికల ద్వారా ప్రజలకు మరోసారి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల నమోదు కోసం నవంబర్ 6, 2026 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. అనంతరం నవంబర్ 25, 2026న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన అనంతరం డిసెంబర్ 30, 2026న తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈసారి ఓటర్ల జాబితాను కొత్తగా రూపొందిస్తున్నందున గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా తప్పనిసరిగా కొత్తగా ఫారం-18 దరఖాస్తు సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం-18లో ఆధార్ నంబర్‌ను నమోదు చేయడం తప్పనిసరి కాదని, అది పూర్తిగా స్వచ్ఛందమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ నంబర్ ఇవ్వలేదనే కారణంతో దరఖాస్తును తిరస్కరించరాదని అధికారులకు సూచించారు. ఆధార్ వివరాల గోప్యతను కాపాడుతూ నిబంధనల ప్రకారం వాటిని భద్రపరచాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలు, విధానం, అర్హతలు తదితర అంశాలపై పట్టభద్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## స్వచ్ఛమైన ఎల్కూర్ కోసం కృషి

### స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో సర్పంచ్ పి. వినోద్ కుమార్



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో శనివారం "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్ పాల్గొని గ్రామంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ నిత్య బాధ్యతగా భావించాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు పంచాయతీకి సహకరించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో చెత్తను నిల్వ చేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు."స్వచ్ఛమైన ఎల్కూర్-ఆరోగ్యకరమైన ఎల్కూర్" లక్ష్యంగా ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభావతి, ఉప సర్పంచ్ తిమ్మప్ప, జీపీఓ పరుశరామ్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు సహకరించండి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన అంబర్ పేట నియోజక వర్గం పద్మశాలి సంఘం ప్రతినిధులు

హైదరాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజా కలం న్యూస్): ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీమంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని అంబర్ పేట నియోజకవర్గంలో ప్రతిష్టించేందుకు సహకారం అందించాలని కోరుతూ అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం నాయకులు శనివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణా నేతృత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిమర్రి హరి, ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, పి. మధుసూదన్, అంజాల విజయ్ కుమార్, సలహాదారులు డాక్టర్ మార్త రమేష్, చిలువేరు యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గందెమల్లి శ్రీనివాస్, తీగల నరేందర్,నాగుల రాజేందర్,ప్రచారకార్యదర్శి వనం రమణ, డివిజన్ అధ్యక్షులు గంగిశెట్టి సత్తయ్య, సాయిని మూర్తి, ఎస్. నర్సింగ్ రావు, కోట వెంకటేష్, పటేల్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి రాజు, మహిళా ప్రతినిధి బిల్లా దీపిక తదితరులు వినత్పత్రం అందజేసిన వారిలో ఉన్నారు. దీనికి స్పందించిన కేంద్రమంత్రి తప్పనిసరిగా తన వంతు సహకారం అందజేస్తానని చెప్పారు.




## జూరాల ఆయకట్టు పంటలను కాపాడాలి




గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం మంత్రితో ఫోన్‌లో మాట్లాడి గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు.జూరాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు నీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఎంపీ తెలిపారు. పంటలు ఎండిపోతుండటంతో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు చేపడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.రాబోయే మూడు రోజుల్లోగా జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డీకే అరుణ కోరారు. పంటలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత నీటిని విడుదల చేసినా రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. రైతులు కష్టపడి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మానవీయ కోణంలో స్పందించి జూరాల దిగువన ఉన్న సాగుభూములకు వెంటనే నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎంపీ కోరారు. ఎంపీ డీకే అరుణ విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 20 ఏళ్ల తర్వాత గంగిరెద్దుల సందడి

### బిజ్వారంలో గంగిరెద్దులను చూసి మురిసిన చిన్నారులు.. మళ్లీ గుర్తుకొచ్చిన పల్లె జ్ఞాపకాలు





గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):

దాదాపు 20 ఏళ్ల తర్వాత గంగిరెద్దులు పల్లెలో కనిపించడంతో బిజ్వారం గ్రామంలో పాత పల్లె జ్ఞాపకాలు మరోసారి కళ్లముందు కదిలాయి. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో శనివారం గంగిరెద్దులు గ్రామంలోకి రావడంతో చిన్నారులు ఆనందంతో వాటి చుట్టూ చేరారు. గంగిరెద్దులకు దానం చేసి ఆశీర్వాదం తీసుకుంటూ ఉత్సాహంగా కనిపించారు.

**సంక్రాంతి వస్తే నెల ముందే సందడి**

గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఒకప్పుడు సంక్రాంతి పండుగకు నెల రోజుల ముందుగానే గంగిరెద్దులు పల్లెల్లోకి వచ్చేవని గుర్తుచేశారు. గంగిరెద్దులను రంగురంగుల వస్త్రాలు, చీరలతో అందంగా ముస్తాబు చేసి వీధుల్లో తిప్పేవారని తెలిపారు. ఇంటి ముందు గంగిరెద్దులు కనిపిస్తే పిల్లలు పరుగెత్తుకుంటూ వచ్చి వాటి విన్యాసాలను చూసి మురిసిపోయేవారని చెప్పారు.

**అప్పటి పల్లె జీవితం.. ఆనందమే వేరు**

మొబైల్ ఫోన్లు, టీవీలు లేని రోజుల్లో పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత చదువుకోవడంతో పాటు ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేసేవారని పెద్దలు గుర్తుచేశారు. సాయంత్రం వేళల్లో గోలీలు, తొక్కుడుబిళ్ల, బొంగరాలు, గిల్లికజ్జాలు, క్రికెట్, వాలీబాల్, కో-కో, కబడ్డీ వంటి ఆటలతో వీధులు సందడిగా ఉండేవని తెలిపారు. పండుగలు వస్తే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఒకచోట చేరి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండేవారని చెప్పారు. రాత్రివేళ ఇంటి బయట పడుకుని చందమామను, ఆకాశంలోని చుక్కలను చూస్తూ ఆనందించే రోజులు ఉండేవని గుర్తుచేశారు.

**మారిన కాలం.. మారుతున్న పిల్లల జీవితం**

ప్రస్తుతం మొబైల్ ఫోన్ల వినియోగం పెరగడంతో పిల్లలు బయట ఆటలకు దూరమవుతున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అనే విషయాలను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేసి చదువుపై దృష్టి పెట్టేలా పిల్లలను ప్రోత్సహించాలని, మంచి విద్యతో ఉద్యోగాలు సాధించేలా వారిని తీర్చిదిద్దాలని గ్రామ పెద్దలు సూచించారు.

**కనుమరుగవుతున్న పల్లె సంస్కృతిని కాపాడాలి**


"అప్పట్లో సౌకర్యాలు తక్కువగా ఉన్నా మనుషుల మధ్య ఆప్యాయత, అనుబంధం ఎక్కువగా ఉండేది. గంగిరెద్దులు, పశువులు, పిల్లల ఆటలు, పండుగల సందడి పల్లె జీవితంలో భాగంగా ఉండేవి. ఇప్పుడు ఆ దృశ్యాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. నేటి పిల్లలకు మన పాత పల్లె సంస్కృతి, సంప్రదాయాలు, ఆటలు పరిచయం చేయాలి" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

20 ఏళ్ల తర్వాత బిజ్వారం గ్రామంలో కనిపించిన గంగిరెద్దులు కేవలం ఒక దృశ్యం కాదు.. ఒక తరం పాత పల్లె జ్ఞాపకాలను మళ్లీ కళ్లముందుకు తీసుకొచ్చిన అరుదైన సందర్భం. పల్లె సంస్కృతి, సంప్రదాయాలు, మనుషుల మధ్య ఆప్యాయతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ దృశ్యం మరోసారి గుర్తుచేసింది.

– రిపోర్టర్ సత్యం, ప్రజా కలం

## వార్డ్ మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జ్‌గా బోయ రవి

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):తెలంగాణ వార్డ్ మెంబర్స్ ఫోరం జోగులాంబ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్‌గా గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన బోయ రవి నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి సెప్టెంబర్ 19న అధికారిక నియామక పత్రాన్ని జారీ చేశారు.జిల్లా ఇన్‌చార్జ్‌గా బోయ రవి సంస్థను బలోపేతం చేయడంతో పాటు వార్డు సభ్యుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వారి సమస్యలు, అభిప్రాయాలను సంబంధిత స్థాయిలో వినిపించాలని సూచించారు. అలాగే ఫోరం కార్యక్రమాలను జిల్లాలో విస్తృతం చేయడానికి కృషి చేయాలని తెలిపారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఫోరం వెల్లడించింది. జిల్లా ఇన్‌చార్జ్‌గా బోయ రవి నియమితులైన సందర్భంగా పలువురు వార్డు సభ్యులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



## నూతనకాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా గడ్డం వెంకన్న

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎజ్జర్ల గ్రామ నాయకులు కార్యకర్తలు



మరిపెడ సెప్టెంబర్ 19(ప్రజా కలం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎజ్జెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గడ్డం వెంకన్న ఎన్నికయ్యారు. గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయనను గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి,గ్రామ సర్పంచ్ బాధావత్ లచ్చపతి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గడ్డం వెంకన్న నాయకత్వంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షుడు గడ్డం వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.యూత్ అధ్యక్షులుగా మధు, ఉప అధ్యక్షులుగా టేకుమట్ల భద్రయ్య, ప్రధానకార్యదర్శిగావీరన్న,కార్యవర్గ సభ్యులుఎన్నికయ్యారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొనినూతన అధ్యక్షుడికిశుభాకాంక్షలు తెలిపారు.

## అంబర్ పేటలో మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### – కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లకు వినతి పత్రాలను సమర్పించిన ముదిరాజ్ సంఘం నేతలు

అంబర్ పేట, సెప్టెంబర్ 19: (ప్రజా కలం న్యూస్)





స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మేయర్ స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ కాంస్య విగ్రహాన్ని అంబర్ పేటలో ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అంబర్ పేట ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శనివారం కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ లను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. స్వాతంత్ర పోరాటంలో కృష్ణ స్వామి ముదిరాజ్ కీలకపాత్ర పోషించారని, అదేవిధంగా హైదరాబాద్ నగర మొట్టమొదటి మేయర్ గా నగర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టుగా పత్రికా రంగంలో ఆయన ఎనలేని సేవలందించారని,ఎన్నో పుస్తకాలను ఆయన రచించారని వారు గుర్తు చేశారు. ఆ మహనీయుడి విగ్రహాన్ని అంబర్ పేట చే నెంబర్ చౌరస్తా, శ్రీ రమణ చౌరస్తా, అలీ కేఫ్ చౌరస్తా మూడు ప్రాంతాల్లో ఎక్కడైనా ఏర్పాటు చేయగలరని వారు కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సతీష్ ముదిరాజ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్,గిరవేణి మహేష్ ముదిరాజ్, తవిటి వెంకటేష్ ముదిరాజ్ , కృష్ణంరాజు ముదిరాజ్, వి.లక్ష్మి ముదిరాజ్,డి.భరత్ ముదిరాజ్,శాతం సూరి ముదిరాజ్,డొప్ప అంజయ్య, ఎన్.మహేష్ గోవింద్ మురళి, గోవింద్ అర్జున్, మోర బోజీ ముదిరాజ్, మోర నాగులు, జిట్టా కృష్ణ, తూర్పు దీక్షిత్ ముదిరాజ్ లు తదితరులు పాల్గొన్నారు.

## నేచర్ కాలనీలో గణేశుడికి భక్తి శ్రద్ధలతో పూజలు - వక్కల రమేష్

హనుమకొండ సెప్టెంబర్ 19 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ జిల్లా నేచర్ కాలనీ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో పూజలుచేసారు.నవరాత్రుల సందర్భంగా శనివారం నేచర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గణేష్ నికి గరికతో అర్చన చేసి కమిటీ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ వివిధ సంస్కృతి కార్య క్రమాలు నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పూజలో పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో వక్కల రమేష్ దంపతులు,వసికంటి రాజేష్ దంపతులు,కాలనీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దళిత బిడ్డ డాక్టర్ కల సహకారానికి లక్ష రూపాయల ఆర్థిక అండ!

### -మనసున్న మహారాజుగా గుజ్జ సుమన్‌రావు..

### -కాబోయే డాక్టర్ కొండేటి అకిరాకు ఆర్థిక సహాయం.

సెప్టెంబర్ 19:ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్దన్నపేట)పేదరికం ప్రతిభకు అడ్డుకాదని నిరూపించేలా.. ఓ దళిత పేదింటి బిడ్డ డాక్టర్ కావాలనే సంకల్పానికి లక్ష రూపాయల ఆర్థిక భరోసా లభించింది. వర్ధన్నపేటకు చెందిన గుజ్జ సోమేశ్వరరావు-గుజ్జ యాదలక్ష్మి దంపతుల కుమారుడు గుజ్జ సుమన్‌రావు మానవత్వాన్ని చాటుతూ కాబోయే డాక్టర్ కొండేటి అకిరాకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు.డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న అకిరా కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సుమన్‌రావు.. ఆమె చదువుకు తన వంతు అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందులతో ప్రతిభావంతులైన పేద విద్యార్థుల కలలు ఆగిపోకూడదనే ఉద్దేశంతో చేసిన ఈ సహాయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.“నా డాక్టర్ కలను సాకారం చేసుకునే ప్రయాణంలో ఈ సహాయం ఎప్పటికీ మరువలేను” అంటూ కొండేటి అకిరా భావోద్వేగానికి గురయ్యారు. తనకు ఆర్థిక సహాయం చేసిన గుజ్జ సుమన్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాదాభివందనాలు చేశారు.ఈ ఆర్థిక సహాయానికి చొరవ చూపిన కె.బి. రంజన్కు కూడా అకిరా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల విద్యకు అండగా నిలిచే దాతలు మరింత ముందుకు రావాలని పలువురు ఆకాంక్షించారు. ఒక లక్ష రూపాయల సహాయం.. ఒక పేదింటి బిడ్డకు మాత్రం అది డాక్టర్ కలను సాకారం చేసే గొప్ప ఆశాకిరణం!



# తెలంగాణలో ఎన్వైసీ పార్టీ కొత్త జోష్

### – మద్దిశెట్టి సామేలు చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 19 (ప్రజా కలం న్యూస్)

ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి అనుబంధ విభాగమైన నేషనలిస్ట్ యూత్ కాంగ్రెస్ ఎన్వైసీ తెలంగాణ శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా యువజన విభాగాన్ని పటిష్టం చేసే దిశగా జాతీయ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు నూతన యూత్ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ ఎన్వైసీ అధ్యక్షులు ధీరజ్ శర్మ ఆదేశాల మేరకు శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈ నియామక కార్యక్రమం ఘనంగా జరిగింది. జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు చేతుల మీదుగా నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. వరంగల్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా గాజుల కుమారస్వామి, మహబూబాబాద్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా చెవుగాని మహేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్వైసీని గ్రామస్థాయి వరకు విస్తరింపజేస్తామని అన్నారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి వంటి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా నియమితులైన నాయకులు జిల్లాల్లో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారు రాజులపాటి ఐలయ్య,ఊకే ఎంకన్న, కిన్నెర రామకృష్ణ, పలగాని శ్రీనివాస్ గౌడ్, సూర్య సీతారాములు, కారం చంద్రయ్య, నర్సంపేట ఇన్‌చార్జ్ మోహన్, పోతులూరి చారి, ఇస్త్రాంకుమార్, మామిళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన జోనల్ స్థాయి క్రీడ ఎంపికలు



(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 19, ప్రజాకలం ప్రతినిధి:

కొంకపాక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడ ఎంపికలు ముగిసినట్టు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలను విజయవంతంగా నిర్వహించిన వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండల పీడీ లు, పీఈటీ లను అభినందించారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ జి ఎఫ్ ఐ వర్ధన్నపేట జోనల్ సెక్రెటరీ పాషా మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు, 17 సంవత్సరాల విభాగంలో బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో ఎంపికలు నిర్వహించబడ్డాయని ఇందులో మొత్తం 144 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. జోనల్ స్థాయిలో ఎంపికైన 144 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించబడే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు, సెక్రెటరీ జే. రఘువీర్, ట్రెజరర్ ఎం. వెంకటేష్, ఎస్ జి ఎఫ్ ఐ వరంగల్ జిల్లా సెక్రెటరీ పి. అనిల్, వర్ధన్నపేట పర్వతగిరి రాయపర్తి మండలాల పీడీలు, పీఈటీ లు కొంకపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ రాయబారపు రమాదేవి, ఉపసర్పంచ్ కార్మిల్ల హరిప్రసాద్, వార్డ్ మెంబర్లు ఏ ఏ పి సి చైర్మన్ స్వప్న, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖీరా చదువుకు ఆపన్నహస్తాల కృషి, విజయం

### – సామాజిక మాధ్యమాల ద్వారా రూ.2 లక్షలు సమీకరణం..

### – డీడీ కోసం బ్యాంకు అధికారులను ఒప్పించి, కాలేజీలో చేర్పించే వరకు వెంట నడిచిన సేవా హృదయాలు – తక్షణమే స్పందించిన ఆపన్న హస్తాలకి అఖీరా, తల్లిదండ్రుల కృతజ్ఞతలు.



సెప్టెంబర్ 19 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /ప్రజాకలం)

చదువే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఓ పేద విద్యార్థినికి అండగా నిలిచిన మంచి మనసులు మానవత్వానికి చిరునామాగా నిలిచాయి. వైద్య విద్యను అభ్యసించాలనే పట్టుదల ఉన్న కొండేటి అఖీరాకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో పలువురు దాతలు స్పందించారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని అఖీరా చదువుకు కావాల్సిన ఆర్థిక సాయంపై విస్తృతంగా ప్రచారం చేస్తూ సేవా మనసున్న వారిని కదిలించారు. ఫలితంగా సుమారు రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం సమకూరింది.

**సాయం సమీకరణలో కీలకంగా..**

అఖీరా వైద్య విద్యకు అవసరమైన మొత్తాన్ని సమకూర్చడంలో పలువురు సేవాభావులు తమ వంతు కృషి చేశారు. సామాజిక మాధ్యమాల్లో అఖీరా పరిస్థితిని తెలియజేస్తూ, దాతలను ముందుకు రావాలని కోరడంతో స్పందించిన అనేక మంది తమకు తోచినంత సాయం అందించారు. చిన్నచిన్న విరాళాలు కలసి పెద్ద మొత్తంగా మారి అఖీరా చదువుకు భరోసాగా నిలిచాయి.

**అకౌంట్ ఫ్రీజ్.. అయినా వెనక్కి తగ్గలేదు**

అఖీరా పేరుతో మహేశ్వర మెడికల్ కాలేజీకి చెల్లించాల్సిన డీడీ విషయంలో ఆమె బ్యాంకు ఖాతా ఫ్రీజ్ కావడంతో మరో సమస్య ఎదురైంది. అయితే అఖీరా చదువు మధ్యలో ఆగిపోకూడదన్న ఉద్దేశంతో ఆమెకు అండగా నిలిచిన వారు సమస్య పరిష్కారానికి కృషి చేశారు. బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించి పరిస్థితిని వివరించి డీడీ తీసుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బ్యాంకు అధికారుల సూచన మేరకు రాయపర్తి బ్యాంకుకు వెళ్లి, బ్యాంకు సమయం ముగిసే సమయంలోనూ మేనేజర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. అఖీరా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డీడీ జారీ చేయాలని కోరారు. చివరకు బ్యాంకు అధికారుల సహకారంతో డీడీని సైతం పొందగలిగారు.ముఖ్యంగా వైద్య వృత్తి అని తెలియగానే స్పందించి ఆదుకున్న ప్రతి ఒక్కరికి అఖీరా, ఆమె తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**హైదరాబాద్‌కు ప్రయాణం.. కాలేజీలో చేర్పించి**

డీడీ సమస్య పరిష్కారం కావడంతో శనివారం ఉదయం అఖీరాను హైదరాబాద్‌లోని మహేశ్వర మెడికల్ కాలేజీకి తీసుకెళ్లేందుకు వాహనాన్ని సమకూర్చారు. స్వయంగా వెంట వెళ్లి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయించి, చివరకు అఖీరాను వైద్య కళాశాలలో చేర్పించారు.అఖీరా వైద్య విద్య కల సాకారం కావడానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు, డీడీ కోసం బ్యాంకు చుట్టూ తిరిగి, ప్రయాణ సౌకర్యం కల్పించి, కళాశాలలో చేర్పించే వరకు బాధ్యతగా వ్యవహరించిన ప్రతి ఒక్కరి సేవా భావం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**‘జీవితాంతం రుణపడి ఉంటా’...**తన చదువు కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం సమకూర్చిన దాతలకు, సామాజిక మాధ్యమాల ద్వారా తన పరిస్థితిని ప్రజల్లోకి తీసుకెళ్లిన వారికి, డీడీ కోసం బ్యాంకు అధికారులను సంప్రదించి సహకరించిన వారికి, హైదరాబాద్ వెళ్లేందుకు వాహన సౌకర్యం కల్పించి తనను కాలేజీలో చేర్పించిన ప్రతి ఒక్కరికీ అఖీరా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.తన వైద్య విద్యకు అండగా నిలిచిన ఈ మంచి మనసులను జీవితాంతం మరువలేనని, వారి సహాయానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని అఖీరా భావోద్వేగంతో పేర్కొంది. ఒక విద్యార్థి భవిష్యత్తు కోసం పలువురు కలిసి నిలబడటం సమాజంలో మానవత్వం ఇంకా బలంగా ఉందనడానికి నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వినాయకుడి మండపం వద్ద అన్నదానం కార్యక్రమం

### తాళ్లపల్లి రామ్మూర్తి ఇందిరా దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 19, ప్రజాకలం శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మర్కోడు బొడ్రాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్తలు తాళ్లపల్లి రామ్మూర్తి–ఇందిర దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం మహత్తర సేవ అని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో వ్యాపారవేత్తలు రణం నారాయణ, తాళ్లపల్లి నాగేష్, అనుమోల వెంకటేశ్వరరావు, బూర్ణ రాంబాబు, తాటికొండ వెంకటాచారి, వెలిశాల కార్తీక్, విగ్రహ దాత, రెండో వార్డు సభ్యురాలు కెక్కర్ల సునీత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గణపతి సన్నిధిలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

మరిపెడ సెప్టెంబర్ 19(ప్రజా కలం న్యూస్) మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్తవాడ ఇందిరా కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడిని భక్తులు భక్తిప్రపత్తులతో పూజిస్తూ ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోనం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూ ధార్మిక సంప్రదాయంలో అన్నదానానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అత్యున్నత సేవగా భావిస్తారు. ‘‘అన్నదానం మహాదానం’’ అనే భావనకు అనుగుణంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు.గణపతి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆధ్యాత్మికంగా పవిత్రమైన సేవగా భావిస్తూ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తితో చేసిన అన్నదానం ద్వారా సమాజంలో పరస్పర ప్రేమ, సేవాభావం,మానవతా విలువలు మరింత బలపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం,శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు, స్థానికుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.ఈ అన్నదానం కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పులి శ్రీనివాస్,అక్కెనపల్లి సైదులు,సంతు,ముండవర్ రాజేష్,సాయి,మల్లయ్య, జంపయ్య, చింటూ,మహిళలు పులి ఉమా,కవిత, శిరీష,నాగమణి, సరస్వతి,భవాని, చంద్రకళ,యువత,యువకులు పాల్గొన్నారు...



## కల్లెడలో ఘనంగా మహా అన్నదానం

(వరంగల్ /పర్వతగిరి) సెప్టెంబర్ 19, ప్రజాకలం ప్రతినిధి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముంజాల రాజకుమార్ అన్నదాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ వీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్, మండల అధ్యక్షులు హార్కవత్ వినోద్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. దానాలన్నింటిలోకి అన్నదానం అత్యుత్తమమైనదని పేర్కొన్నారు. శ్రీరామ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామంలో ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సేవా నిరతితో ముందడుగు వేస్తున్న యువతకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకాదంతాయ యూత్ యువజన సంఘం అధ్యక్షులు టి. శ్రీనాథ్, సభ్యులు పి. సందీప్, బి. అనిల్, సిహెచ్. రాజ్‌కుమార్, ఇ. సందీప్, చి. అజయ్, బి. భరత్, ఇ. సంజయ్,అలాగే కాలిక యూత్ అసోసియేషన్ ప్రతినిధులు వేమునూరి మణితేజ, బాల్నే అఖిల్, విజయ్ కొండోజు, అదొండ వెంకటేష్, నీలం రామ్ ప్రసాద్, పున్నోజు వినయ్, శ్రీరామ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## తల్లాడలో ఘనంగా వినాయక నిమజ్జనం

### రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం ఏర్పాటు



తల్లాడ సెప్టెంబర్ 19 ప్రజా కలం న్యూస్

తల్లాడ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పూజారి తనుగుల మణికంఠ శర్మ మంత్రోచ్చారణతో ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 11 గంటలకు స్వామివారి కలశంతో తల్లాడ పురవీధుల్లో మేలా,తోలాలతో, బాజా భజంత్రీలతో పెద్ద ఊరేగింపు చేశారు.అదేవిధంగా సాయంత్రం 6. గంటలకు భారీ ఊరేగింపుతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి తరలివచ్చే భక్తులు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం ద్వారా సేవలందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు యువజన కమిటీ చేపట్టారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు లడ్డు వేలం పాట నిర్వహించబడును. కావున భక్తులు అధికంగా పాల్గొని ఆ గణనాథుని దీవెనలు పొందాలని నిర్వహణ కమిటీ ఒక ప్రకటనలో కోరింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెరికే నాగేశ్వరరావు,రెడ్డి సంఘం నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,దగ్గుల శ్రీనివాసరెడ్డి,విగ్రహ దాత మునుకూరి అప్పిరెడ్డి,నేరెళ్ళ పుల్లారెడ్డి,కోడూరి నాగేశ్వరరావు,కరుణాకర్ రెడ్డి,నిర్వాకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి,నరాల గోపాల్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, భద్రారెడ్డి,దగ్గుల జమలారెడ్డి,హరీష్ రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యంపై గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నిర్మల్ సెప్టెంబర్ 19 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా వివిజి రామ్ జి, సెర్ప్ సిబ్బందితో జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, చెత్తను వివిధ పద్ధతుల్లో వేరు చేయడం, తగ్గించడం, పునర్వినియోగం, పునరుత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం పై కూలంకషంగా వివరించారు. వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధానాలు, పరిశుభ్రత, పారిశుధ్యం, చెత్త నిర్వహణ పద్ధతులపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా వికసించాలంటే సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని, పర్యావరణహిత స్థిరమైన జీవన పద్ధతులను పెంపొందించుకోవాలని వివరించారు. అనంతరం అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నిర్మల్‌లో యువతకు ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణ

- ఈ నెల 28 నుంచి తరగతులు ప్రారంభం
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సహకారంతో నిర్వహణ:
- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ సెప్టెంబర్19 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సహకారంతో ఉచిత ప్రీ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ నెల 28వ తేదీ సోమవారం నుంచి నిర్మల్‌లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ సబ్జెక్టులపై శిక్షణ, పరీక్షల విధానంపై అవగాహనతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను సంప్రదించి బయోడేటాను సమర్పించి శిక్షణలో అడ్మిషన్ పొందాలని ఎస్పీ సూచించారు. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిర్మల్ జిల్లా యువత ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటాలి

### పినపాకలో ఘనంగా జరిగిన అమ్మ పేరున ఒక మొక్క కార్యక్రమం



పినపాక సెప్టెంబర్ 19, ప్రజా కలం న్యూస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా ఈరోజు పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్. స్థానిక సంస్థలు డా. శ్రీజ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏసీఎల్ బి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతకు,భావి తరాలకు మొక్కలు ఎంతో అవసరమని, విద్యార్థులు చిన్న వయసు నుండే పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఇంచార్జీ డిఇఓ సదానందం,ఎంపీడీవో శ్రీధర్ రాజు,ఎంఈఓ దామోదర ప్రసాద్, ఉపసర్పంచ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సిద్దారావు,ఈజీఎస్ ఏపీవో కోటయ్య,ఈసీ అరుంధతి,సాంకేతిక సహాయకులు నజీర్, సునిత,ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి పరశు రామ్,ఫీల్డ్ అసిస్టెంట్, పాఠశాల ప్రధానోపాధ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.

## బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శిగా షేక్ అల్తాఫ్ నియామకం



తానూర్,సెప్టెంబర్ 19(ప్రజా కలం): మండలం కొలూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు షేక్ అల్తాఫ్ బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా సెక్రెటరిగా నియమితులయ్యారు,ఆయన నాయకత్వ పటిమ, నిరంతర ప్రజాసేవను గుర్తించి పార్టీ నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించింది,ఈ సందర్భంగా అల్తాఫ్ మాట్లాడుతూ... "నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు,మైనార్టీల సంక్షేమం, బీజేపీ బలోపేతమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తాను" అని ఉత్సాహంగా ప్రకటించారు, ఆయన నియామకంతో మండలంలో పండుగ వాతావరణం నెలకుంది.

# రబీలో వరి సాగుకు దూరంగా ఉండాలి

### - తక్కువ నీటితో సాగయ్యే పంటలు పంటల వైవిధ్యీకరణపై రైతులు దృష్టి పెట్టాలి - కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 19 (ప్రజా కలం): ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రైతులకు సూచించారు. పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళా, రైతు–శాస్త్రవేత్తల సమావేశంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీలో వరి సాగుకు రైతులు దూరంగా ఉండాలని, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, భూమి స్వభావం, మార్కెట్‌లో డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. సాగుకు ముందే తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించి, భూసారానికి అనుగుణంగా ఎరువులను వినియోగించాలని సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగించాలని, సమగ్ర సస్యరక్షణ విధానాలను పాటించాలని తెలిపారు. వ్యవసాయంలో యాంత్రీకరణ, సూక్ష్మ సాగునీటి విధానాలు, ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉత్పత్తితో పాటు నాణ్యత, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడంతో పాటు రైతు సమూహాలుగా ఏర్పడి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవాలని, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సాంకేతిక సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**పంటల ఎంపికపై అవగాహన అవసరం**

రైతులు పంటల సాగుకు ముందే పూర్తిస్థాయి అవగాహన కల్పించుకోవాలని రైతు కమిషన్ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి సూచించారు. పంట మార్పిడి విధానాన్ని పాటిస్తూ లాభదాయకమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు వ్యవసాయ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కిసాన్ మేళా ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను కలెక్టర్ రైతు కమిషన్ సభ్యుడు ప్రారంభించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు, ఆధునిక సాగు పద్ధతులు, తెగుళ్లు – చీడపీడల నివారణ ఎరువుల వినియోగంపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### అమ్మ పేరితో ఒక మొక్క అమ్మకిచ్చే గొప్ప కానుక - పకృతిని సంరక్షించుకుంటేనే మనకు భవిష్యత్ - తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పిలుపు

### కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ కెవి, అధికారులు

తల్లాడ సెప్టెంబర్ 19, ప్రజా కలం న్యూస్

పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కె.వి అధికారులు సూచించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సేవా 2026 కార్యక్రమంలో భాగంగా మొక్క నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సర్పంచ్,ఉప సర్పంచ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి మొక్కను నాటి నీరు పోశారు.పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అమ్మ పేరుతో ఒక మొక్క మన తల్లికిచ్చే గొప్ప కానుక అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగి పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవ్వాలని వారు పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని పేర్కొన్నారు.ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ అనే ఒక



విప్లవాత్మకమైన సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరం ఒక చెట్టు నాటుదాం.పకృతిని కాపాడుదాం అని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, అధికారులు,వార్డు మెంబర్స్,నాయకులు పొన్నం కృష్ణయ్య,షేక్ నాగు,గొడ్ల సీతారాములు, పంచాయతీ కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజారాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## గణేష్ భవన్ లో ప్రతిష్టించిన మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్





మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 19:

వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. శనివారం తెలంగాణ చౌరస్తా సమీపంలోని శ్రీ గణేష్ భవన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా మట్టి గణవతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. మట్టి గణపతిని ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ ఉత్సవ సమితి ప్రజలకు మంచి సందేశాన్ని అందించిందని, ఇది ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 5 అడుగుల లోపు విగ్రహాల నిమజ్జనానికి మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ పరిధిలో మూడు కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేసి ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అప్పన్నపల్లి సమీపంలో మయూరి పార్క్ ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు, పంచవటి పాఠశాల సమీపంలో పార్క్ వద్ద ఒక కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనానికి కూడా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో చర్చించినట్లు చెప్పారు. బీచుపల్లి వద్ద నిమజ్జనానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి అవసరమైన ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు, ఉత్సవ కమిటీలు, అధికారులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

ప్రజల సహకారంతోనే గణేష్ ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన సమయంలోనూ ప్రజలు అధికారులకు సహకరిస్తూ జిల్లా యంత్రాంగం చేవట్టిన ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భవిష్యత్‌లోనూ ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి ఎం.బాలయ్య, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, వి.హెచ్.పి. నగర అధ్యక్షుడు రెబ్బ విష్ణోష్, సభ్యులు చేపల హనుమంతు, రాములు, మాల్యాద్రి, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్‌బీ పట్టా అందుకున్న తల్లాడ వాసి గంజాయి శివ

### ఇస్లామియా కాలేజ్ ఆఫ్ లా తొలి కాన్వొకేషన్‌లో పట్టా ప్రదానం

### సండ్రా గారి ఆశయాలతో చురుకుగా పనిచేసే వ్యక్తిగా మంచి గుర్తింపు



తల్లాడ సెప్టెంబర్ 19, ప్రజాకలం న్యూస్ ఇస్లామియా కాలేజ్ ఆఫ్ లా నిర్వహించిన తొలి కాన్వొకేషన్ 2026 లో గంజాయి శివ బ్యాచిలర్ ఆఫ్ లాస్.ూాదీ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతితో కొనసాగుతున్న హైదరాబాద్ చాంద్రాయణగుట్టలోని ఇస్లామియా కాలేజ్ ఆఫ్ లా నుంచి ఆయన న్యాయ విద్యను విజయవంతంగా పూర్తిచేశారు.తల్లాడ మండల కేంద్రానికి చెందిన గంజాయి శివ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారికి ప్రధాన అనుచరుడుగా ఉంటూ,ఆయన ఆశయాలు పునికి పుచ్చుకొని సమాజ సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ఈ న్యాయవాద వృత్తిని ఎంచుకున్నట్లు శివ తెలియజేశారు.ఇస్లామీయ లా కళాశాలలో న్యాయ విద్యకు సంబంధించిన నిర్దేశిత అన్ని విద్యా ప్రమాణాలను విజయవంతంగా పూర్తి చేసిన గంజాయి శివకు ఫస్ట్ కాన్వొకేషన్ 2026 సందర్భంగా ఎల్ఎల్‌బీ డిగ్రీని ప్రదానం చేశారు.ఈ డిగ్రీ ధ్రువీకరణ పత్రాన్ని 2026 సెప్టెంబర్ 17న జారీ చేశారు. న్యాయ విద్యను పూర్తి చేసి ఎల్ఎల్‌బీ పట్టా పొందడం పట్ల గంజాయి శివను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అభినందించారు. భవిష్యత్తులో న్యాయ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

## సైన్స్ డ్రామాలో డిస్కవరీ డ్రీమ్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

తానూర్, సెప్టెంబర్ 19(ప్రజా కలం) : పాఠశాల విద్యాశాఖ, ఎస్.సీ.ఈ.ఆర్.టీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్-2026లో తానూర్ డిస్కవరీ డ్రీమ్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు, ఈ పోటీల్లో విద్యార్థులు నాలుగో బహుమతితో పాటు కన్సొలేషన్ ప్రైజ్ సాధించారు, విద్యార్థులను జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ డా. వినోద్ కుమార్, నిర్మల్ సైన్స్ బృందం అభినందించారు, గైడ్ టీచర్ శ్వేతతో పాటు సైన్స్ ఉపాధ్యాయుల కృషిని కరస్పాండెంట్ బి. రాజు, ప్రిన్సిపాల్ వల్మోడ్ పెంటాజీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొనియాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీనిధి రుణాల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 19:

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. అనంతరం శ్రీనిధి పథకాలపై రిసోర్స్ పార్సన్స్ (ఆర్.పి) లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనిధి పథకాల అమలు, రుణాల పంపిణీ, బకాయిల వసూళ్ల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు, వసూలు కాని రుణ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులు, ఆర్.పి లను అదనపు కలెక్టర్ ఆదేశించారు.బకాయిల వసూళ్లకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న మొత్తాలను రికవరీ చేసేందుకు అధికారులు, ఆర్.పి లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శ్రీనిధి పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాజన్నకు ఘన సన్మానం

తానూర్, సెప్టెంబర్ 19(ప్రజా కలం):

మండల కేంద్రమైన తానూర్ లోని వాగ్దేవి విద్యానికేతన్ హైస్కూల్ ఉపాధ్యాయుడు రాజన్నకు నిర్మల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది,ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఆయనను యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించింది, డీఈఓ, ఎంఈఓ, ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా రాజన్న ఈ పురస్కారాన్ని అందుకున్నందుకుగాను జి. డైరెక్టర్ అవినాష్, ప్రిన్సిపాల్ ఉషాకిరణ్మాయి,ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా సర్పంచ్ కొండ రాజమ్మ



మల్హర్ , సెప్టెంబర్ 19 ప్రజాకలం ప్రతినిధి. మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన గుంటి సడవలి ఇటీవల మృతి చెందడంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ మృతుడి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం బ్యాగ్‌ను అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటేష్, యూత్ అధ్యక్షుడు లకావత్ రాజేందర్, ఉపాధ్యక్షుడు బిస్కుల అశోక్, వార్డు సభ్యుడు శశివర్ధన్, మాజీ వార్డు సభ్యుడు గొట్టం లక్ష్మీనారాయణ, ఎడ్ల తుకారాం, గుంటి బాపు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం లో చేయూత పెన్షన్ దరఖాస్తులను పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్




మల్హర్, సెప్టెంబర్ 19 ప్రజాకలం ప్రతినిధి. చేయూత పెన్షన్ పరిశీలనలో భాగంగా మల్హర్ రావు మండలంలోని నాచారం గ్రామపంచాయతీలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో క్రాంతి కుమార్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దరఖాస్తుదారుల వివరాలు, అర్హతలను పరిశీలించి సంబంధిత సమాచారాన్ని నమోదు చేశారు. పెన్షన్ పొందేందుకు అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రాజ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని పరిశీలన ప్రక్రియలో సహకరించారు.

## తాడిచెర్ల అంగన్వాడీలో పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

మల్హర్, సెప్టెంబర్ 19 ప్రజాకలం ప్రతినిధి.. తాడిచెర్ల అంగన్‌వాడీ కేంద్రం–3లో శనివారం పోషణ్ మహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కూడా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని భాగ్యలక్ష్మి వివరించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడవచ్చని తెలిపారు.పోషకాహారంపై కుటుంబాల్లో అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నవరాత్రి వేళ.. భక్తులకు అన్నప్రసాదం

### సర్పంచ్ వాసం సుస్మిత చేతుల మీదుగా అన్నదానం ప్రారంభం



ఆళ్లపల్లి, సెప్టెంబరు 19, ప్రజాకలం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కొమ్ముగూడెం సెంటర్‌లో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, ప్రముఖ వ్యాపారవేత్త గౌరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.సిరినోముల వజ్రేశ్వరరావు–హైమావతి దంపతులు, సంక ప్రభాకర్–హైమావతి, సంక కిరణ్–మౌనిక, బూరుగడ్డ కృష్ణ–వినోద, శ్రీకాంత్–స్రవంతి, మినరల్ ప్రోప్రైటర్ గుంతోజు శ్రీనివాసరావు–మంజుల దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేశుడి మండపం వద్ద భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా, అదృష్టంగా భావిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తెలగాని శ్రీనివాసరావు,నువ్వుల నరసింహారావు, బూరుగడ్డ రాములు, బుర్ర నవీన్, పాయం అశోక్ ,చరణ్, సాయి, సాత్విక్, శ్రీశాంత్, రాము, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వాసం శ్రీనాథ్, సందీప్, శ్రీధర్, రాజేష్, రాకేష్, కందిమల్ల అఖిల్, రాంబాబు, సత్యం, గణేష్, లక్ష్మణ్, మహేష్, సురేష్, జగదీష్, వీరన్న, పరశురాం, రవి, బుర్ర శేఖర్, గుంతోజు అఖిల్, సాయి, గోగుల సతీష్, ఎస్.సాయి, యాసరపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



## కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం సెప్టెంబర్ 19 (ప్రజా కలం న్యూస్ ) ఈ నెల 21న ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.

## కేసుల త్వరిత పరిష్కారమే లక్ష్యం

### - బాధితులకు సకాలంలో న్యాయం అందేలా సమన్వయంతో పనిచేయాలి
### - ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్




నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 19 (ప్రజా కలం): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ అధ్యక్షతన నిర్వహించిన కోర్ట్ కోఆర్డినేషన్ సమీక్షా సమావేశంలో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు, కోర్టుల్లో విచారణలో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. POCSO, మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, తీవ్రమైన నేరాల్లో శాస్త్రీయ, ఫోరెన్సిక్ ఆధారాలతో సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. నిర్ణీత గడువులోగా కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నేరస్థులకు చట్ట ప్రకారం తగిన శిక్ష పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్ట్ లైజన్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగవంతం చేయడంతో పాటు నిందితులపై ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లను త్వరితగతిన అమలు చేసి వారిని కోర్టుల్లో హాజరుపరచాలని ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీలు బుర్రి శ్రీనివాసులు, సాయి వెంకట్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు, కోర్ట్ డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

## ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు
- వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి
- దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి.




ఖమ్మం సెప్టెంబర్ 19(ప్రజా కలం న్యూస్ ) గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.

ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని,అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు మానవీయ విలువలు పెంపొందించాలి

### విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర: ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 19 (ప్రజా కలం): విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను నేర్పించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలుమ ఫంక్షన్ హాల్‌లో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమన్నారు. హిందీపై ఆసక్తి పెంచేందుకు సరళమైన, ఆకర్షణీయమైన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు.భాషల పరిరక్షణతోనే సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించగలమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. హిందీ సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను డీఈఓ ఏ. రమేష్‌కుమార్ అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హిందీ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయిని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 136 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి చొరవతో మంజూరు..
### - లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

పాలేరు సెప్టెంబర్ 19(ప్రజా కలం న్యూస్ ) పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందిస్తోందని తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం నేలకొండపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 136 మంది లబ్ధిదారులకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పేదల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని దయాకర్‌రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి మండలంలో త్వరలోనే ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పంటలు సాగు చేపట్టిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పాలేరు రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే మంత్రి పొంగులేటి లక్ష్యమని వివరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 19:మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని పాఠశాల అధికారులను ఆదేశించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన అదనపు కలెక్టర్, ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు ముందునుంచే ప్రణాళికతో చదువుతూ సిద్ధం కావాలని, చదువుపై ఏకాగ్రత పెంచుకుని కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని సూచించారు.పాఠశాలలో పారిశుధ్యం, మౌలిక వసతులు, విద్యా కార్యక్రమాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ), పాఠశాల ప్రధానోపాధ్యాయులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బేసిక్ ప్రాక్టీస్ హై స్కూల్ ఆవరణ ను పరిశీలించారు.పాఠశాల లో పరిశుభ్రత, ఆరోగ్య కర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెడ్ మాస్టర్ ను ఆయన ఆదేశించారు

ప్రజా కలం

ఆదివారం
సెప్టెంబర్ 20, 2026

www. prajakalam.in






## విద్యార్థుల సంక్షేమానికి, అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి - సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్

బొమ్మలరామారం,సెప్టెంబర్ 19 (ప్రజా కలం)

మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి అభివృద్ధికి పూర్వ విద్యార్థి లు ముందుకు రావాలని బొమ్మలరామారం సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం రోజున బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎండ నుంచి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మండల కేంద్రానికి చెందిన సీనియర్ రిపోర్టర్, దేవస్థాన కమిటీ డైరెక్టర్ జూపల్లి బాలకృష్ణ ఆయన కుమారుడు జుపెల్లి రుద్రాన్స్ జన్మదినం సందర్భంగా పాఠశాలకు ఉచితంగా అందజేసిన ఫ్యాన్లను సర్పంచ్ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఉమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈరోజు ఉన్నత స్థానాలలో స్థిరపడ్డ నాటి విద్యార్థులు వారు చదువుకున్న గ్రామానికి పాఠశాల అభివృద్ధికి తోచిన సహాయం అందజేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులు తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు బండి రాజు గౌడ్, బేతాళ పాండు తదితరులు పాల్గొన్నారు



## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు

బీబీనగర్,సెప్టెంబర్ 19 (ప్రజా కలం)

బీబీనగర్ చెరువు లో వినాయక నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను శనివారం రోజున జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా బీబీనగర్ చెరువును సందర్శించి నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భద్రత, పారిశుద్ధ్యం,లైటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరమైన క్రెన్ అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్,ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్, బీబీనగర్ ఎస్ హెచ్ ఓ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక నిమజ్జనం

**ఘాట్లు, ఊరేగింపు రూట్లను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ**

**- ఉమ్మెడ, బాసర బ్రిడ్జిలు, ఆర్మూర్ గుండ్ల చెరువు వద్ద ఏర్పాట్ల పరిశీలన**

**- నిమజ్జన వేడుకల్లో డీజేలకు ముగింపు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

**- ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 19:

నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శనివారం వారు నందిపేట్‌లోని ఉమ్మెడ బ్రిడ్జి, ఆర్మూర్‌లోని గుండ్ల చెరువు, బాసర బ్రిడ్జితో పాటు నిజామాబాద్ నగరంలోని నిమజ్జన మార్గాలను (రూట్) క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భారీ క్రేన్ల లభ్యత, లైటింగ్ మరియు అత్యవసర వైద్య సదుపాయాలను వారు నిశితంగా పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నిమజ్జన ప్రక్రియ ముగిసేవరకు పోలీస్ సిబ్బంది అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఈసారి నిమజ్జన ఊరేగింపుల్లో డీజే (ణజీ) ల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఆయన తేల్చిచెప్పారు.మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలు, ఉత్సవ కమిటీలు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్, సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్, జాయింట్ కలెక్టర్ భుజంగారావు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహసీల్దార్లు, సీఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.



## వరి సాగులో నీటి సమర్థ వినియోగంతో

# అధిక దిగుబడులు సాధించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష







**పెద్దపల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాకలం ప్రతినిధి)**

వరి సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ నీటిని సమర్థవంతంగా వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైతులకు సూచించారు.

పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో Sow & Reap Climatech ఆధ్వర్యంలో నిర్వహించిన 'వరి వరహాలు' రైతుల అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సమర్థ వినియోగ పద్ధతులను అవలంబించిన రైతులకు ఎకరాకు రూ.500 చొప్పున ప్రోత్సాహక చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాంప్రదాయ సాగు విధానాల నుంచి ఆధునిక పద్ధతుల వైపు మారాల్సిన అవసరం ఉందన్నారు. వరి సాగులో అవసరమైన సమయంలో మాత్రమే నీటిని అందించడం ద్వారా నీటి వృథాను తగ్గించడంతో పాటు పంట దిగుబడులను మెరుగుపరచవచ్చని తెలిపారు.

పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో రైతులను ఆధునిక వరి సాగు పద్ధతుల వైపు ప్రోత్సహించేందుకు Sow & Reap Climatech చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు, అలాగే Sow & Reap చేస్తున్న బయోచార్, బయోగ్యాస్, ఆగ్రోఫారెస్ట్రీ ప్రాజెక్టులు ఉమ్మడి కరీంనగర్ లో ప్రారంభించడానికి పూర్తిగా సహకరిస్తాము అని తెలిపారు .

ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి విజయవంతమైన రైతులు తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలని సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు రైతులు ప్రత్యామ్నాయ తడిపి--ఆరబెట్టే విధానం వంటి ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఈ విధానం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు రైతులు తమ వంతు సహకారం అందించవచ్చని తెలిపారు.

Sow & Reap Climatech COO ఎన్. మురళీధర్ మాట్లాడుతూ, వరి సాగులో నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా రైతులకు నీటి పొదుపుతో పాటు సాగు సామర్థ్యాన్ని మెరుగుపరిచే అవకాశం ఉందన్నారు. రైతులు కొత్త పద్ధతులను స్వీకరించి వాటి ప్రయోజనాలను అనుభవంలోకి తీసుకురావడం ద్వారా నీటి వనరుల సంరక్షణకు, స్థిరమైన వ్యవసాయానికి బలమైన పునాది వేయగలరని తెలిపారు. రైతుల భాగస్వామ్యంతో నీటి పొదుపు పద్ధతులను మరింత విస్తృతంగా ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. Sow & Reap Climatech డైరెక్టర్ డి. దివ్యా రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాగు పద్ధతులను స్వీకరించి నీటిని పొదుపు చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడం తమ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. వరి పొలాల్లో నీటిని నిరంతరం నిల్వ ఉంచకుండా అవసరానికి అనుగుణంగా తడిపి--ఆరబెట్టే విధానాన్ని పాటించడం ద్వారా మీథేన్ వాయు ఉద్గారాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. దీని ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో వ్యవసాయ రంగం కూడా తన వంతు పాత్ర పోషించగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు అవలంబిస్తున్న ఈ నీటి పొదుపు, పర్యావరణహిత సాగు పద్ధతులు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన నేల, మెరుగైన పర్యావరణాన్ని అందించేందుకు దోహదపడతాయని దివ్యా రెడ్డి అన్నారు.

రైతులకు నీటి పొదుపు, శాస్త్రీయ సాగు విధానాలు, ఆధునిక సాంకేతికతపై మరింత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ, సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏడీ కంఠయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీనాథ్, డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెద్దపల్లి మరియు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్, హైకోర్టు అడ్వకేట్ మరియు యువ జనతా ఫౌండేషన్ అధ్యక్షుడు బుద్దారి నవీన్, ఎంఏఓ నాగార్జున పాల్గొన్నారు.

Sow & Reap Climatech తరపున జూ ఎన్. మురళీధర్, డైరెక్టర్ డి. దివ్యా రెడ్డి, ఆపరేషన్స్ మేనేజర్ సీహెచ్. వెంకట రమణ, చీదీం హెడ్ పృథ్వీరామ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. స్వప్నతో పాటు సంస్థ బృందం, రైతులు పాల్గొన్నారు.

## యువత సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య

నిజామాబాద్, సెప్టెంబరు 19 (ప్రజాకలం):

మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, దానిని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. శనివారం ఐటీ టవర్స్‌లో ఎన్ఎన్ ఏఐ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎన్ఎన్ హ్యాకథాన్-2026--కోడ్ ఫర్ ఛేంజ్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువత, సాంకేతిక నిపుణులతో కమిషనర్ ముచ్చటించారు. వారు రూపొందించిన కృత్రిమ మేధ (ఏఐ), సాంకేతిక ఆధారిత వినూత్న ప్రాజెక్టులు, సమస్యల పరిష్కార విధానాలను పరిశీలించారు. ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందన్నారు. ఏఐ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు సామాజిక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. యువతలోని సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సాంకేతిక నైపుణ్యాలను సరైన దిశలో వినియోగిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. 'కోడ్ ఫర్ ఛేంజ్' వంటి కార్యక్రమాలు యువతను సాంకేతిక రంగంలో ప్రోత్సహించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాల రూపకల్పనకు దోహదపడతాయని పేర్కొన్నారు.

పోలీసింగ్‌లోనూ సాంకేతికతకు ప్రాధాన్యం

ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, డేటా విశ్లేషణ, ప్రజలకు వేగవంతమైన సేవలందించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని సాయి చైతన్య తెలిపారు. యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతోపాటు ప్రజా ప్రయోజనం, సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధికి ఉపయోగపడేలా వినియోగించాలని సూచించారు.

రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరం

యువత రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ సూచించారు. 2025లో జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 327 మంది మృతి చెందారని తెలిపారు.




కొవిడ్ సమయంలో రోడ్డు ప్రమాదాల కారణంగా సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు. సైబర్ నేరాల పట్ల యువత ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువతకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎన్ ఏఐ సొల్యూషన్స్ సీఈఓ నజీబ్, మేనేజర్ షేక్ సబ్బార్, కాకతీయ ప్రిన్సిపల్ రజనీకాంత్, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 22న ఆర్మూర్ లో దళిత నాయకుడి సంస్మరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 19:

తమ ప్రియతమా దళిత నాయకులు, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ దివంగత జంగం బాలరాజు (75) సంస్మరణ సభకు జిల్లా ప్రజలు హాజరు కావాలని దళిత ఐక్య సంఘటన - ఆర్మూర్ డివిజన్ (డిఐఎస్) పిలుపు నిచ్చింది. యాది సభ 22 సెప్టెంబర్ మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఆర్మూర్ లోని ఎస్.వి కన్వెన్షన్ హాల్, జర్నలిస్ట్ కాలనీ, ఆర్.కె హాస్పిటల్ దగ్గర, ఆర్మూర్ బస్ స్టాండ్ కు వెనకాల ఉంటుందని డిఐఎస్ ప్రముఖులు పింజ బోజన్న, ఎల్.టి కుమారస్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు. దివంగత బాలరాజు గత నెల ఆగస్టు 14న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన విషయం అందరికీ విధితమే. ఐతే శనివారం ఉదయం ఆర్మూర్ లో డిఐఎస్, ఏవైఎస్ ప్రతినిధులు బుద్ధుడి సాక్షిగా సమావేశమై సంస్మరణ సభ ఏర్పాటుకు ప్లానింగ్ చేశారు. ఆర్మూర్ డివిజన్ లోగల సిటీ నాయకులు, ఇత్వార్పేపేట్ గ్రామ ప్రజలు, పూలే- అంబేద్కరైట్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో హాజరు కావాలని పింజ బోజన్న, కుమారస్వామి, ఏవైఎస్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్పేట్ లింగం, తిరుపతి నాయి, మూలనివాసి మాలజీ విజ్ఞప్తి చేశారు.



## బాధిత కుటుంబాలకు మానాల మోహన్‌రెడ్డి పరామర్శ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 19:

కమ్మర్‌పల్లి మండలంలోని హసకొత్తూర్, అమీర్‌నగర్ గ్రామాల్లో శనివారం మాజీ డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పర్యటించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కచ్చకాయల రమేష్ మనవరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో మోహన్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం హసకొత్తూర్ గ్రామంలో చౌట్‌పల్లి సొసైటీ డైరెక్టర్ దేవయ్య రాజేశ్వర్ తల్లి అనారోగ్యంతో కన్నుమూయగా.. బాధిత కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పారు. పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, మాజీ అధ్యక్షుడు సుంకేట రవి, హసకొత్తూర్ సర్పంచ్ రేవతి గంగారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తిప్పారెడ్డి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్, కాంగ్రెస్ పార్టీ డీసీసీ కార్యదర్శి పోడెండ్ల సంజీవ్ యాదవ్, గ్రామ సర్పంచ్ ఊరే నీలవేణి, ఇనాయత్ సర్పంచ్ లలిత రాములు, ఉపసర్పంచ్ మకిలి అనిల్‌కుమార్, నాయకులు లింగారెడ్డి, తిరుపతి, దశరథ్, ఇనాయత్, క్యాతం గంగారెడ్డి, కందరి భూమారెడ్డి, ధర్పల్లి రాకేష్, శేఖర్, రాజుల రమేష్, జాలి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా పోషణ మేళా

## పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన

మెదక్ సెప్టెంబర్ 19 (ప్రజాకలం ప్రతినిధి) నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా శనివారం విద్యార్థులకు పోషణ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మ అశోక్ హాజరై విద్యార్థులు ఏర్పాటు చేసిన




పోషణ స్టాళ్లను పరిశీలించారు. వంటకాల తయారీ విధానం,వాటిలో ఉండే పోషక విలువల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, సైన్స్ టీచర్ రాధిక మాట్లాడుతూ మన చుట్టు పక్కల, ఇంటి పరిసరాల్లో సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, ఇతర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగగలరని వారు పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ కుమారి మాట్లాడుతూ పిల్లలు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. బయట లభించే జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండి, ఇంట్లో తాజాగా తయారు చేసిన పోషకాహారాన్ని తీసుకోవాలని వారు తెలిపారు. పిల్లల సరైన ఎదుగుదల, ఆరోగ్యానికి సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని వివరించారు. పోషణ మాసం సందర్భంగా నర్సాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లోని స్థానిక ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో కూడా పోషణ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విరమించాలి

## - 273 మంది విద్యార్థులున్న పాఠశాలలో సర్దుబాటు ఎలా?.

## రాయపోల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిటి స్వామి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 19.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేట నుంచి ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో డిప్యూటేషన్‌పై ఇతర పాఠశాలలకు పంపించే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని బేగంపేటతో పాటు పరిసర గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డీఈవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి మాట్లాడుతూ బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 273 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇప్పటికే సరిపడా ఉపాధ్యాయులు లేరని తెలిపారు. ఉన్న ఉపాధ్యాయులే అదనపు బాధ్యతలు చేపట్టి రెండు సబ్జెక్టులు బోధించాల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై పంపించారని, ప్రస్తుతం మరో ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో డిప్యూటేషన్‌పై పంపేందుకు డీఈవో కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. బేగంపేట పాఠశాలకు రాయపోల్ మండలంలోని బేగంపేట, ఎల్కల్, దొడ్లపల్లి గ్రామాలతో పాటు దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి, శేరిల్ల, అప్పాయిపల్లి, మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్, కోనాయిపల్లి గ్రామాల నుంచి విద్యార్థులు ప్రతిరోజూ వచ్చి చదువుకుంటున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతం కావడంతో పరిసర గ్రామాల్లో తగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు లేకపోవడంతో బేగంపేట పాఠశాలపైనే విద్యార్థులు ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుకుంటారని, అలాంటి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను మరింత పెంచడం వల్ల విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయకుండా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో పోస్టులు భర్తీ చేసే వరకు తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా విద్యాబోధన కొనసాగించాలని కోరారు. అంతేకాని ఉన్న కొద్దిమంది ఉపాధ్యాయులను కూడా ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపితే విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. బేగంపేట పాఠశాలకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ప్రజాప్రతినిధుల సహకారంతో మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఇలాంటి సమయంలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడితే పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలపై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధ్యాయుల సర్దుబాటు డిప్యూటేషన్‌ను విరమించుకోవాలని, లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణ, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చిత్తారి హరిబాబు హత్య కేసులో ఏ-1 అరెస్టు

## ప్రతీకారంతోనే హత్య.. ప్రత్యేక బృందాల దర్యాప్తులో కీలక ఆధారాలు

## పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి




నిజామాబాద్, సెప్టెంబరు 19 (ప్రజాకలం): చిత్తారి హరిబాబు హత్య కేసులో ఏ-1 నిందితుడు గంధం సంతోష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. హత్య జరిగిన సుమారు ఒకటిన్నర రోజుల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. నిందితుడి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారు, మరో రెండు కత్తులు, రెండు కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. చిత్తారి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 17న నిజామాబాద్ రెండో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 169/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్ 103(1)తో పాటు 3(5) ప్రకారం హత్య కేసు నమోదైంది. కేసు నమోదైన వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు పేర్కొన్నారు.

వైష్ణవి హత్యకు ప్రతీకారంగానే..

ఈ ఏడాది మార్చి 17న హరిబాబు భార్య గంధం వైష్ణవి హత్యకు గురైన కేసులో హరిబాబు, అతని తల్లి చిత్తారి లక్ష్మి, ఇద్దరు సోదరులు అరెస్టై కరీంనగర్ జైలుకు వెళ్లి అనంతరం బెయిల్‌పై విడుదలయ్యారు. విడుదలైన తర్వాత వైష్ణవి కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని భావించిన హరిబాబు, అతని తల్లి లక్ష్మి నిజామాబాద్‌కు వచ్చి సాయినగర్‌లో నివసిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఆర్ఆర్ చౌరస్తా సమీపంలో మొక్కజొన్న కంకులు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైష్ణవి హత్యను మనసులో పెట్టుకున్న గంధం సంతోష్ ప్రతీకార భావంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం హత్యకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని కమిషనర్ చెప్పారు. సంతోష్ తన తల్లి గంధం రాణి, పెద్దమ్మ కుమారులు చరణ్, రంజిత్, ఇతర కుటుంబ సభ్యుల సహకారంతో ఈ నెల 17న సాయంత్రం కోర్టుల నుంచి తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారులో నిజామాబాద్‌కు వచ్చినట్లు పేర్కొన్నారు.

కత్తితో దాడి చేసి పరారీ

ఆర్ఆర్ చౌరస్తా సమీపంలోని గిరిరాజ్ కాంప్లెక్స్ ఎదుట పానీపూరీ బండి వద్ద హరిబాబు నీరు తీసుకుంటున్న సమయంలో కారులోని వెనుక కుడివైపు డోర్ నుంచి సంతోష్ బయటకు వచ్చి కత్తితో హరిబాబు తల, ముఖం, మెడపై పలుమార్లు దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాల ద్వారా వెల్లడైందని పోలీసులు తెలిపారు. అనంతరం అదే కారులో అక్కడి నుంచి పరారైనట్లు పేర్కొన్నారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. నమ్మకమైన సమాచారం మేరకు నిజామాబాద్ బైపాస్ ప్రాంతంలో సంతోష్ ఉన్నట్లు గుర్తించిన పోలీసులు శనివారం అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులను గమనించిన సంతోష్ అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నారు. అక్కడ కారు వదిలేసి తన అత్తగారి ఊరైన విశాఖపట్నం వెళ్లేందుకు నిజామాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకునే ప్రయత్నంలో ఉన్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.

ఆయుధాలు, కారు స్వాధీనం

నిందితుడి విచారణలో లభించిన సమాచారంతో హత్యకు ఉపయోగించిన కత్తి, తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారు, కారులో ఉన్న మరో రెండు కత్తులు, రెండు కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కేసులో ప్రాథమికంగా నలుగురి ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని, మిగిలిన వారి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. దర్యాప్తులో ఎవరి ప్రమేయం తేలినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, పరారీలో ఉన్న మిగతా నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.

హత్య జరిగిన సుమారు ఒకటిన్నర రోజుల్లోనే ఏ-1 నిందితుడిని అరెస్టు చేసిన పోలీసు అధికారులను కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించారు. కేసులోని అన్ని కోణాల్లో దర్యాప్తు పూర్తి చేసి, న్యాయస్థానంలో నిందితులకు శిక్ష పడేలా పకడ్బందీగా ఆధారాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాశ్, సీఐ శ్రీనివాస్‌రాజ్, సీఐ యాదగిరిగౌడ్, ఎస్ఐలు, పోలీసు సిబ్బందిని అభినందించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి 'అరె సురేందర్' ఆశయాలు అమరం!

## - 25 ఏళ్లు దాటినా పల్లెల్లో సజీవంగానే ప్రజాగానం

## - దళిత, గిరిజన హక్కుల కోసం సాగిన అలుపెరుగని పోరాటం

## - బుద్ధుని సాక్షిగా కొనసాగుతున్న గురువు ఆశయ సాధన



నిజామాబాద్
,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబరు 19:

ఉత్తర తెలంగాణ గడ్డపై దళిత, గిరిజన, శ్రామిక వర్గాల గుండెల్లో విప్లవ ముద్ర వేసిన సామాజిక పోరాట యోధుడు, దళిత ఐక్య సంఘటన వ్యవస్థాపకుడు అరె సురేందర్ గారి స్మరణ నేటికీ వల్లె వల్లెనా మార్మోగుతోంది. "వీరుల్లారా దండమే.. సురుల్లారా దండమే.." అంటూ నాడు ఆయన ఆలపించిన ప్రజాగానం, సామాజిక విప్లవ శంఖారావం పాతికేళ్లు దాటినా విద్యార్థి, కార్మిక, సామాజిక రచయితల ఆలోచనల్లో నిరంతరం సజీవంగానే సాగుతోంది. ఉద్యమాల ప్రస్థానం.. హక్కుల పోరాటం:నాడు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని లంబాడి తాండాలు, అణగారిన పల్లెల్లో అరె సురేందర్ నడిపిన ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోయాయి. దళితులకు అక్షర జ్ఞానం అందించేందుకు రాత్రి బళ్ళు నిర్వహించడం, ఆత్మరక్షణ కోసం కర్రసాము విద్యను నేర్పడం, దళిత సాహిత్యంపై అవగాహన కల్పించడం వంటి వినూత్న కార్యక్రమాలతో ఆయన ప్రజల్లో చైతన్యం నింపారు. తాండాలపై జరుగుతున్న పోలీస్ దాడులకు వ్యతిరేకంగా గిరిజనులకు రక్షణగా నిలిచి.. వారికి నరైన విద్యుత్, తాగునీరు, పాఠశాలల నిర్మాణం కోసం అలుపెరుగని ఉద్యమాలు చేశారు. గిరిజన తాండాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలను ప్రతిష్టించి యువతలో స్ఫూర్తిని రగిలించారు.మరోవైపు శ్రామిక వర్గాల పక్షాన నిలిచి బీడీ కార్మికులకు నిత్యభత్యం, సరైన వేతనాలు ఇప్పించేలా పోరాడారు.

వ్యవసాయ రంగంలో లో-వోల్టేజీ సమస్య కారణంగా కాలిపోయిన మోటార్లకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని నినదించారు. ప్రభుత్వ సారాయి నియంత్రణ కోసం నాటి రోజుల్లోనే పెద్ద ఎత్తున సంఘటిత పోరాటాలు సాగించారు. హింసతో సాధించేది శూన్యమని నిరూపించిన మరణం అరె సురేందర్ పెరుగుతున్న ప్రజాదరణను, సామాజిక చైతన్యాన్ని తట్టుకోలేక నాటి పీపుల్స్ వార్ (ప్రస్తుత మావోయిస్టు) గ్రూపు నభ్యులు ఆయనను అతి కిరాతకంగా హత్య చేశారు. సిద్ధాంతాల పేరిట సాగిన ఈ మూర్ఖపు విప్లవ హత్యను నాడు ఉత్తర తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించింది. విద్యార్థులు, కార్మికులు, సామాజిక శక్తులు పెద్ద ఎత్తున ర్యాలీలు, నిరసనలతో రోడ్లపైకి వచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా సాధించేది శూన్యమని, హింస ఎప్పటికీ ప్రగతికి మార్గం కాదని ఆయన మరణం ద్వారా నాటి మావోయిస్టుల వైఖరిని సమాజం నిలదీసింది.

కొనసాగుతున్న సేవ.. బౌద్ధ మార్గంలో శిష్యులు అరె సురేందర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు నేటికీ వర్ధిల్లుతున్నాయి. ఆయన చూపిన బాటలో, బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేడ్కర్ సిద్ధాంతాలను నమ్ముతూ ఆయన ప్రధాన శిష్య బృందం సామాజిక బౌద్ధాన్ని స్వీకరించింది. ఇందులో భాగంగానే, తథాగత బుద్ధ భగవానుడు సంపూర్ణ జ్ఞానోదయం పొందిన పవిత్ర పుణ్యక్షేత్రంలో (బోధ్‌గయ) ప్రతి ఏటా గురువు స్మారకార్థం భారీ ఎత్తున అన్నదానంతో పాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు

. ప్రజా హృదయాల లో నిలిచిన వీరుడికి మరణం లేదని, ఆయన వెదజల్లిన ఆశయాల వెలుగులు రేపటి సూర్యోదయానికి నిరంతర స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ఆయన అనుచరులు, అభిమానులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గిరిజనులకు ఏం అభివృద్ధి చేశారని కెసిఆర్ కు పాలాభిషేకం

## ఏనాడైనా కాంగ్రెస్ పార్టీ తోనే గిరిజనుల అభివృద్ధి

## గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించిందే కాంగ్రెస్ పార్టీ

## గిరిజనులకు బ్రహ్మాండంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## బిఆర్ఎస్ గిరిజన నాయకులు చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించిన

## మహేశ్వరం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నేనావత్ రాజు నాయక్




మహేశ్వరం,
సెప్టెంబర్ 19,(ప్రజా కలం)

బిఆర్ఎస్ పార్టీ గిరిజనులకు ఏం అభివృద్ధి చేశారని కెసిఆర్ కు పాలాభిషేకం ఎందుకు చేస్తున్నారో చెప్పాలని మహేశ్వరం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నేనావత్ రాజు నాయక్ అన్నారు. తుక్కుగూడ కేదార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ గిరిజన నాయకులు చేసిన తప్పుడు ఆరోపణల పై ఖండిస్తూ ఇందిరాగాంధీ హాయంలో అడవి ప్రాంతంలో నివసించే మన గిరిజన బిడ్డల పట్ల వారు పడుతున్న కష్టాలను గుర్తించి వారిని రిజర్వేషన్ కల్పించి ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగింది.

దానితో పాటు సాగు చేసుకోవడానికి భూమి ఉండడానికి ఇందిరమ్మ ఇల్లు వీటిని తక్షణమే అమలు చేసి గిరిజన జాతి అభివృద్ధికి బాట వేసింది, అలాంటి కాంగ్రెస్ పార్టీని పట్టుకొని కొంతమంది తెలివి లేని బి ఆర్ ఎస్ గిరిజన నాయకులు మాట్లాడుతున్నారు కెసిఆర్ దొరాకు మొక్కి పాలాభిషేకం చేయాలనీ సిగ్గు ఉండాలని అన్నారు.

కావాలంటే మీ తల్లితండ్రులను లేదా మీ తాతలను అడగండి కాంగ్రెస్ పార్టీ ఈ గిరిజన బిడ్డలను ఏం చేసిందో అని, ఇప్పుడు కూడా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు అన్ని తండాలను గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ప్రతి తండాకు కావలసిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, గృహజ్యోతి, ఉచిత బస్సు, రుణమాఫీ ఇలాంటి సంక్షేమ పథకాలను గిరిజనులకు అమలు చేశారని అన్నారు.

గత పది సంవత్సరంలో బి ఆర్ ఎస్ పార్టీ గిరిజనులకు ఏమి చేయలేదు అని వారికి గుర్తు చేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు అభివృద్ధి బాటలో నడుస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, గిరిజన నాయకులు కృష్ణ నాయక్,పాండు నాయక్, ఆంధ్య నాయక్, దేవేందర్ నాయక్, జిల్లా ఉప సర్పంచ్ల కమిటీ ఫోరం అధ్యక్షుడు భాస్కర్ నాయక్, రవీందర్ నాయక్, రవి నర్సింహా నాయక్, హరిచంద్,నాగేందర్, లక్ష్మణ్ నాయక్,రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. .

## ఆర్‌కే పురం వంతెన పనులను వేగవంతం చేయాలి

### పెండింగ్ అంశాలను సత్వరం పరిష్కరించాలి: మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబరు 19 (ప్రజా కలం ప్రతినిధి): ఆర్‌కే పురం వంతెన, రహదారి కింది వంతెన నిర్మాణ పనుల పురోగతిని వేగవంతం చేసేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి ప్రాంతీయ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలు, ప్రభావిత ఆస్తుల యజమానులకు సంబంధించిన ప్రక్రియలపై అధికారులు కమిషనర్‌కు వివరించారు. ప్రాజెక్టు పరిధిలో ప్రభావితమయ్యే ఆస్తుల యజమానుల నుంచి ఆస్తి అభివృద్ధి హక్కుల బదిలీ దరఖాస్తులు, సమ్మతి తదితర ప్రక్రియలపై సమావేశంలో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తించి,ఆస్తుల యజమానులతో సమన్వయం చేసుకుంటూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలని



కమిషనర్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్,న్యాయ విభాగాల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసి, ఒక విభాగంలో పెండింగ్ కారణంగా పనులకు ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. ప్రభావిత ఆస్తుల యజమానులతో అవసరమైన చర్చలు నిర్వహించి,సమ్మతి,ఆస్తి అభివృద్ధి హక్కుల బదిలీకి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పెండింగ్ కేసులను అంశాల వారీగా పరిశీలించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఆర్‌కే పురం వంతెన,రహదారి కింది వంతెన నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలు మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, రహదారి భద్రత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి పనుల్లో గణనీయమైన పురోగతి సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రాంతీయ కమిషనర్ సంచిత్ గంగ్వార్,ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రదీప్ కుమార్, ప్రధాన ఇంజినీర్ శ్రీనివాస్‌రావుతో పాటు పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్,న్యాయ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అరవింద్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

### టిడిపి నగర పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నల్లెల్ల కిషోర్

హైదరాబాద్,సెప్టెంబరు 19 (ప్రజా కలం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం



హైదరాబాద్‌లోని నగర పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నల్లెల్ల కిషోర్‌తో పాటు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అరవింద్ కుమార్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లెల్ల కిషోర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అరవింద్ కుమార్ గౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పార్టీ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా అధినేత ఆశయ సాధన కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అరవింద్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో, సంతోషంగా నూరేళ్లు జీవించి పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పి. బాలరాజ్ గౌడ్, భాను ప్రకాష్, ఎస్. ప్రకాష్, భవాని శ్రీనివాస్, మచ్చేందర్, మహేందర్, సత్తన్న, రవి, యాదగిరితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యం

- మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్
- మహేశ్వరంలో భూకబ్జాలు చేసిన బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు బయటపెడతాం
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అడ్డుకుంటున్నది సబితా ఇంద్రారెడ్డి కాదా?
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య
- మేము అభివృద్ధిపై దృష్టి పెట్టాం, మీ అవినీతిపై కాదు
- జిల్లా ఉప సర్పంచుల ఫోరం కమిటీ అధ్యక్షుడు అంగోత్ భాస్కర్ నాయక్




మహేశ్వరం, సెప్టెంబర్ 19 (ప్రజా కలం): మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమని మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్ అన్నారు. మహేశ్వరం మండలం తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, ఏ ఎన్నికలు జరిగినా మహేశ్వరంలో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు.

ఏ పార్టీ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

మహేశ్వరంలో భూకబ్జాలు చేసిన బీఆర్ఎస్ నాయకుల అక్రమాలు బయటపెడతాం

మహేశ్వరం మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన భూ అక్రమాలను బయటపెడతామని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ అన్నారు. మహేశ్వరం మండలంలో బీఆర్ఎస్ నాయకులు 1000 ఎకరాల భూకబ్జా చేశారని ఆరోపించారు. వాటి వివరాలను పూర్తిగా కేఎల్ఆర్ కు అందించి, కేఎల్ఆర్ సహకారంతో బీఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాలను బయటకు తీస్తామన్నారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ నాయకులు సబితా ఇంద్రారెడ్డి అండతో ఎక్కడపడితే అక్కడ భూకబ్జాలకు పాల్పడ్డారని, వారి చిట్టా బయటపెడతామన్నారు. వారి అక్రమాలను బయటపెడితే ప్రజలే వారిని తరిమికొడతారని అన్నారు. వారు చేసిన అక్రమాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వాటిని ప్రజలకు వివరిస్తామని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని స్పష్టం చేశారు.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అడ్డుకుంటున్నది సబితా ఇంద్రారెడ్డి కాదా? ఇప్పటివరకు మహేశ్వరం అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి మహేశ్వరంలో ఉన్న ఫార్మా సిటీని ఫ్యూచర్ సిటీగా మార్చి దేశంలోనే, ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా మహేశ్వరాన్ని తీర్చిదిద్దుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన యాదయ్య అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి అడ్డుపడుతూ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరంలో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయమని స్పష్టం చేశారని, ఇప్పుడు ప్రజా వ్యతిరేకత వస్తుందన్న భయంతో మూడు నెలల క్రితమే మంత్రి శ్రీధర్ బాబుకు ఫ్యూచర్ సిటీకి అనుకూలంగా ఉన్నామని లేఖ ఇచ్చారని అన్నారు. పూటకో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నాయకులకే చెల్లుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అడ్డుపడితే చరిత్రహీనులుగా మిగిలిపోతారని, సబితా ఇంద్రారెడ్డి పూటకో మాట మాట్లాడి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

మేము అభివృద్ధిపై దృష్టి పెట్టాం, మీ అవినీతిపై కాదు

ప్రజలకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో తాము అభివృద్ధిపై దృష్టి పెట్టామని, ఒకవేళ బీఆర్ఎస్ నాయకుల అక్రమాలపై దృష్టి పెడితే వారు ఊచలు లెక్కపెట్టడం ఖాయమని జిల్లా ఉప సర్పంచుల ఫోరం కమిటీ అధ్యక్షుడు అంగోత్ భాస్కర్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అవినీతి, అక్రమాల లిస్టు బయటపెడతామని, ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు అక్రమాలు చేశారో తేల్చుకుందామంటూ సవాల్ విసిరారు. అభివృద్ధిపై, అక్రమాలపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా కుట్రలు మాని ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. పదవులు, అధికారాలు శాశ్వతం కాదని, ప్రజా సంక్షేమం, ప్రజలకు మంచి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ యాదయ్య, మండల మాజీ అధ్యక్షులు కాకి ఈశ్వర్, మహేశ్వరం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజు నాయక్, చిన్న తుప్పర సర్పంచ్ రాజు, వర్కల యాదగిరి గౌడ్, జగన్మోహన్ రెడ్డి, పెండ్యాల సర్పంచ్, సుభాన్ పూర్ సర్పంచ్ మల్లేష్, రామచంద్రగూడ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, అల్లె కుమార్, వెంకట్ రెడ్డి, కూన యాదయ్య, ఆవుల యాదయ్య, పెండ్యాల ఉప సర్పంచ్ మంత్రి అంజయ్య, మంత్రి బాల్ రాజ్, మహేశ్వరం మండల బీసీ సెల్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్, నరసింహ యాదవ్, నడికుడ శివ, లోకేశ్వర్ రెడ్డి, హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి, మల్కాజిగిరి సర్కిళ్లలో ఎం ఎం సి కమిషనర్ విస్తృత తనిఖీలు

## ప్రజల సౌకర్యాలు, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు



మల్కాజిగిరి, సెప్టెంబరు 19 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం మౌలాలి, మల్కాజిగిరి సర్కిళ్లలో ఆయన విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. మౌలాలి వార్డులో రోడ్డు ప్యాచ్ పనులకు వినియోగించే షెల్ మ్యాక్ బ్యాగుల నిల్వ, కొత్త స్ట్రీట్ లైట్ల స్టాక్‌తో పాటు ఇతర పరికరాల నిర్వహణను కమిషనర్ పరిశీలించారు. అందుబాటులో ఉన్న సామగ్రిని అవసరమైన ప్రాంతాల్లో సకాలంలో వినియోగించాలని, పరికరాలను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వెంకటేశ్వరనగర్‌లో స్థానిక ప్రజలతో మాట్లాడిన కమిషనర్ రాత్రివేళల్లో స్ట్రీట్ లైట్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని తెలుసుకున్నారు. ప్రజల భద్రత, రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు కోసం అవసరమైన చోట స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీన్‌దయాల్‌నగర్ రోడ్డులో జరుగుతున్న చెట్ల కొమ్మల తొలగింపు, బకెట్ ల్యాడర్ పనులను పరిశీలించిన ఆయన.. ప్రధాన రహదారులు, రోడ్డు మార్జిన్లలో ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే కొమ్మలను సకాలంలో తొల గించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని, మానవ వనరులు, పరికరాలను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. అనంతరం బండ చెరువు బేబీ పాండ్‌ను పరిశీలించిన కమిషనర్ గణేష్ నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లు, భక్తులకు కల్పించిన సౌకర్యాలను సమీక్షించారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు అవసరమైన సౌకర్యాలు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల భద్రత, రాకపోకలు, జన సమూహాల నియంత్రణ, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ పర్యటనలో డీసీ బాలకృష్ణ ప్రసాద్, ఎస్ఈ లక్ష్మణ్, డీఈ, ఏఈ, టౌన్ ప్లానింగ్, యూబీడీ, రామ్‌కీ, ఈపీటీఆర్ఐ అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతి గూడాలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### - 10 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన - గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణు వర్ధన్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 19, (ప్రజా కలం)

గ్రామ అభివృద్ధే ధ్యేయంగా సరస్వతి గూడా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణు వర్ధన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, నియోజకవర్గ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో ఈరోజు గ్రామంలోని 8వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతోలి చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలో విడతల వారీగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుసరా మోని భాస్కర్, 8వ వార్డు మెంబర్ జ్యోతి మల్లేష్ కాల్వ శ్రీనివాస్, బి. సత్తయ్య, బి. రజినీకాంత్, మాదరమోని శ్రీను, పుచ్చల విజేందర్, షహనాజ్ ఫరిన బేగం తదితర వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గిగ్ వర్కర్లకు భద్రతా కవచం..

### జిఎంఆర్ జన్మదినం సందర్భంగా యువసేన ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ..





పటాన్‌చెరు, సెప్టెంబర్ 19 (ప్రజా కలం) ప్రతినిధి

రహదారులపై నిత్యం విధులు నిర్వహించే గిగ్ వర్కర్ల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పటాన్‌చెరులో హెల్మెట్ల పంపిణీ చేపట్టారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిఫ్ట్ ఏ స్మైల్' సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గిగ్ వర్కర్లకు హెల్మెట్లు అందజేశారు. జిఎంఆర్ యువసేన సభ్యుడు సోహైల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం విక్రం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై హెల్మెట్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనాలపై విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు వారికి అండగా నిలిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఎస్ఐ ఆసిఫ్, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, మేరాజ్ ఖాన్, జిఎంఆర్ యువసేన సభ్యులు, గిగ్ వర్కర్లు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మహిళా సాధికారతకు బ్యూటీ రంగం దోహదం

### - వేములవాడలో 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్' - మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ, సెప్టెంబరు 19 (ప్రజా కలం ప్రతినిధి) : మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు బ్యూటీ అండ్ మేకప్ రంగం విస్తృత అవకాశాలను అందిస్తోందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడలోని మగువ మేకోవర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేకప్ రంగంపై ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు, దూరభారం కారణంగా హైదరాబాద్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి శిక్షణ పొందలేని మహిళలకు స్థానికంగానే నాణ్యమైన శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. వేములవాడలోనే ఆధునిక మేకప్ పద్ధతులపై నిపుణులచే శిక్షణ అందించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన మగువ మేకోవర్ నిర్వాహకురాలు అపర్ణను అభినందించారు. మహిళలు, యువతులు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పలువురు బ్యూటీషియన్లు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినాయకుడి సేవలో అన్నదానం

## పలు కాలనీల్లో కాటా సుధా, శశిధర్ రెడ్డి అన్నదానం..

పటాన్‌చేరు, సెప్టెంబర్ 19 (ప్రజా కలం) ప్రతినిధి

వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తున్నాయి. అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో శనివారం ఘనంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కాటా సుధా, శశిధర్ రెడ్డి మాట్లాడుతూ,



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమన్నారు.

అమీన్‌పూర్, బీరంగూడ పరిధిలోని గుట్ట కామన్, సాయి అంబిక కాలనీ, సాయి రామ్ ఎన్‌క్లేవ్ మొదటి దశ, సాయి ఆక్సిస్ పాపా హోమ్స్, నవ్య గోకులం, తులసివనం, ఇక్రిశాట్ కాలనీ రెండో దశ, శ్రీకృష్ణానగర్, దివ్యశ్రీనగర్, బసవేశ్వర ఎన్‌క్లేవ్, బ్యాంక్ కాలనీ రెండో దశ, సృజనాలక్ష్మి మొదటి దశ, సుజనాలక్ష్మి మూడో దశ, శ్రీ సూర్యోదయ కాలనీ రెండో దశ, భ్రమరాంబనగర్, మైత్రీ మెడోస్, శ్రీచరణ్, శ్రీలక్ష్మీనివాస్, బ్రిక్ శేషప్ప కాలనీల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి, బీరంగూడ ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, సభ్యుడు మల్లేష్ యాదవ్, అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దండు రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, చుక్క రెడ్డి, రవీందర్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, మల్ల రావ్, సురేష్ నాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ఆరో రోజు ప్రత్యేక పూజలు

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 19.

దౌల్తాబాద్ మండల కేంద్రంలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి



వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజలు, పుష్పార్చన, మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ముద్రకొల్ల రమ యాదగిరి, సాంబారపు విజయలక్ష్మి, సత్యం దంపతులు పూజల్లో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రజా యుద్ధభేరి కళాజాతరను జయప్రదం చేయాలి.

## కామ్రేడ్ విమలక్క పాటల ప్రస్థానానికి 50 ఏండ్లు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 19.

ప్రజా యుద్ధభేరి పాటల పెద్దక్క కామ్రేడ్ విమలక్క పాటల ప్రస్థానం ప్రారంభమై 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న ప్రజా కళాజాతరను జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుడుం స్వామి పిలుపునిచ్చారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణమండపంలో ప్రజా కళాజాతర నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రాయపోల్ గ్రామంలో యువత ఆధ్వర్యంలో ప్రజా కళాజాతరకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ప్రజా యుద్ధభేరి పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన కామ్రేడ్ విమలక్క పాటల ప్రస్థానానికి 50 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కళాజాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి యువత, కళాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కరపత్రాల విడుదల కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుడుం స్వామితో పాటు రాయపోల్ గ్రామ యువకులు గూని నందు, మాసనపల్లి ఎమోజి, గూని కుమార్, తిప్పారం యాదగిరి, దయ్యాల కరుణాకర్, కూచిగారి నరేష్, మాసనపల్లి బాలయ్య, జోగు శ్రీకాంత్, మాసనపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

## పాటలు, నృత్యాలతో విద్యార్థుల సందడి..

## ఆత్మీయంగా నూతన విద్యార్థులకు స్వాగతం




గజ్వేల్: 19 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి): సీనియర్ల ఆత్మీయ స్వాగతం.. పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో గజ్వేల్ పట్టణంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థినీ,విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ఆత్మీయంగా స్వాగతించారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థినీ,విద్యార్థులు పాటలు, నృత్యాలు,ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం నూతన విద్యార్థులు సీనియర్లతో పరిచయం పెంచుకోవడంతో పాటు వారిలో స్నేహ భావం,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అంబదాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ,సంస్కారం, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. చదువుతో పాటు తమలోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన విద్యార్థులు అధ్యాపకుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలని, తల్లిదండ్రులతో పాటు తాము చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు భాస్కర్ రెడ్డి, బిక్షపతి, అనిల్, కృష్ణ, మహేపాల్, సాయినాథ్, భానుచందర్, సంతోషి, ఆస్మా, కల్పన, భవాని, దివాకర్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థుల ఉత్సాహం,సందడితో కళాశాల ప్రాంగణం కళకళలాడింది.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

గజ్వేల్: 19 సెప్టెంబర్ 2026(ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పాతబస్తీ రామాలయం వద్ద జమాల్పూర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గజ్వేల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్,గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి,గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న జమాల్పూర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అభినందించారు.



# నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే అండ.

## రూ.3.25 లక్షల ఎల్ఓసీ అందజేత.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 19.

దౌమ్మాట గ్రామానికి చెందిన కానిగంటి రాజు కుమార్తె ప్రసన్న నరాల బలహీనతతో బాధపడుతుండగా, నిమ్స్ వైద్యులు శస్త్రచికిత్స అవసరమని సూచించారు. ఇందుకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు నర్రా రాజేందర్ కుటుంబ పరిస్థితిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి రూ.3.25 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. శనివారం నర్రా రాజేందర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో దౌమ్మాట సర్పంచ్ దేవి, అంజయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు సల్ల స్వామి, ఉపసర్పంచ్ రేవతి రాజశేఖర్, వార్డు సభ్యులు కొమ్మురాజు, దేవిగారి స్వామి, సాకలి యాదగిరి, అందె బానుగౌడ్, నర్రా నరేష్, దేవిగారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, దౌమ్మాట గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప నగర్ కాలనీలో గణపతి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

### డాక్టర్ రాజమోహన్ హైమవతి దంపతుల వారి సౌజన్యంతో అన్నదానం

గజ్వేల్: 19 సెప్టెంబర్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో అయ్యప్ప నగర్ కాలనీలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు గజ్వేల్ ఈఎన్ టి హాస్పిటల్ యాజమాన్యం బృందం డాక్టర్ రాజమోహన్ డాక్టర్ హైమావతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోతె వీరారెడ్డి,ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి మాట్లాడుతూ అయ్యప్ప నగర్ కాలనీలో దాదాపు 24 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు కాలనీవాసుల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు గుజ్జేటి రామచంద్రం,కోశాధికారి నారాయణరెడ్డి,కార్యదర్శులు గోపాల్ రెడ్డి,మల్లేశం,అంజిరెడ్డి,సభ్యులు నరేష్ గౌడ్,యాదగిరి,సీతారాం,మధుసూదన్ రెడ్డి,రేపాల గోవింద్,మల్లయ్య గౌడ్, రాజులు సతీష్ రెడ్డి,యూత్ సభ్యులు, మహిళలు చిన్నారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# లక్షన్నర కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ

## మహేశ్వరం నియోజకవర్గంలో 1,56,451 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు

## రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొత్తగా 1.15 లక్షల కార్డులు మంజూరు



మహేశ్వరం, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):

బీఆర్ఎస్ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలు రేషన్ కార్డులు, సన్నబియ్యానికి నోచుకోలేదని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త, పాత కలిపి మొత్తం 1,56,451 కుటుంబాలకు ఆహార భద్రత స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే 3 నెలలకు సరిపడా సన్నబియ్యం కోటాను లబ్ధిదారులకు అందజేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

లక్షన్నర ఇళ్లకు సన్నబియ్యం అందించడం వల్ల సుమారు 6.25 లక్షల మంది (ఇంటికి నలుగురు చొప్పున) కడుపునిండా పౌష్టికాహారం తింటున్నారని లక్ష్మారెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షోభం తప్ప సంక్షేమం లేదని, ప్రజాపాలన వచ్చాకే పేద, మధ్యతరగతి కుటుంబాలు సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లతో కళకళలాడుతున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ధాన్యం పండించే రైతన్నకు పెట్టుబడి సాయం, క్వింటాల్ కు రూ.500 బోనస్, రూ.2 లక్షల ఏకకాల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికే, సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని KLR స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ఆహార భద్రత స్మార్ట్ కార్డులు అందించేలా రేషన్ దుకాణదారులు బాధ్యత తీసుకున్నారని తెలిపారు.

మహేశ్వరం నియోజకవర్గంలో మండలాల వారీగా కార్డుల వివరాలు:

కందుకూర్ మండలం: 17,266 కార్డులు
మహేశ్వరం మండలం (తుక్కుగూడ డివిజన్లతో కలిపి): 21,964 కార్డులు
సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్లు: 63,667 కార్డులు
బాలాపూర్ మండలం (జల్ పల్లి, మీర్ పేట్, బడంగ్ పేట్ డివిజన్లతో కలిపి): 53,554 కార్డులు
మొత్తం 1,56,451 కార్డులు ఉన్నాయి అన్నారు.

# భక్తిశ్రద్ధలతో సిద్ధి వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు.



దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 19.

రాయపోల్ మండల కేంద్రంలో యువ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, భక్తి గీతాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాత్రి ఎల్ఈడీ తెరపై 'ఇరుముడి' చిత్రాన్ని ప్రదర్శించడంతో చిన్నారులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వీక్షించారు. ఉత్సవాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# కందిరీగ --- ప్రకృతి మేస్త్రీ





మేస్త్రీ లేదు... కూలీలు లేరు,
కొలతలు లేవు... పనిముట్లు లేవు...
అయినా మట్టితో అద్భుతమైన
గూడు కట్టే చిన్న జీవి... కందిరీగ
చుక్క చుక్కగా మట్టిని తెచ్చి,
శ్రమ శ్రమగా గోడను మలిచి,
తన పిల్లల కోసం గూడు కట్టి
ప్రకృతిలోనే ఓ కళాకారిగా నిలిచింది.
చేతిలో సుత్తి లేదు,
నోటిలో మాట లేదు,
కానీ తన పనిలో మాత్రం
అద్భుతమైన నైపుణ్యం ఉంది.!
మనిషి గొప్పవాడినని గర్వపడతాడు...
కానీ ఈ చిన్న పురుగు చెబుతున్న సందేశం
"పరికరాలు ఉండటం గొప్ప కాదు...
పట్టుదలతో పని చేయడమే అసలైన గొప్పతనం.!"
చిన్నదైన శరీరం...
పెద్దదైన సృష్టి...
ప్రకృతి పాఠశాలలో
కందిరీగే ఒక అద్భుతమైన మేస్త్రీ.!

**డా. మహమ్మద్ సుల్తాన ఉమర్..**
**సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉ**
**సామాజిక ప్రజాసేవకురాలు.**

# వీఐపీ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక నవరాత్రులు

-గణనాథుడి సన్నిధిలో భక్తుల సందడి..
భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
-మహిళలతో ఘనంగా సామూహిక కుంకుమార్చన
-యువత దైవభక్తి, సేవా గుణం కలిగి ఉండాలి
-మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు

గజ్వేల్19 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు మస్నూరివాడలో వీఐపీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి




నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు కాలనీ మహిళలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి కుంకుమార్చనలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణకార్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి,సేవాగుణాన్ని అలవర్చుకోవాలని, యువత సన్మార్గంలో పయనించాలని సూచించారు. వీఐపీ యూత్ ఆధ్వర్యంలో గణపతిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. గణనాథుడి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సామూహిక కుంకుమార్చనలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఐపీ యూత్ సభ్యులు, మహిళలు,యువకులు,చిన్నారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

## మృతదేహానికి నివాళులర్పించిన యాదవ రెడ్డి..

## కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

గజ్వేల్ నియోజకవర్గం: 19 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పడిగే రాజు తండ్రి పడిగే బాల్ నర్సయ్య శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చౌదర్‌పల్లి గ్రామానికి చేరుకుని బాల్ నర్సయ్య మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం పడిగే రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రమేష్ గౌడ్,అహ్మద్, నిజాముద్దీన్,వర్గల్ మండల బీఆర్ఎస్వీ అధ్యక్షుడు తాళ్ల స్వామిగౌడ్,తాళ్ల నర్సింహులు,గిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరనగర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

మల్కాజిగిరి,సెప్టెంబరు 19 (ప్రజా కలం ప్రతినిధి):మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీలో వివేకానంద ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా



శనివారం కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బీకే శ్రీనివాస్,మౌలాలి కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు శివ యాదవ్,బ్రహ్మయ్య, రోజా రమణి, అంజయ్య యాదవ్,సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లబస్తీ గణేష్ నవరాత్రుల్లో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి, సెప్టెంబరు 19 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీలో తాళ్లబస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి




ఉత్సవాల్లో భాగంగా శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు బాలచందర్, నవీన్ తదితరులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. తాళ్లబస్తీలో గత 37 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ, స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వెంకటేష్, రాజేష్, జ్ఞానేశ్వర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

### బాలాపూర్ మహాగణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 19 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధ బాలాపూర్ మహాగణపతిని మాజీ మంత్రులు, బీఆర్ఎస్ శాసనసభ పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు తన్నీరు హరీష్ రావు, పి. సబితా ఇంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా బాలాపూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహాగణపతి సన్నిధికి విచ్చేసిన మాజీ మంత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజల జీవితాల్లో సంతోషం, అభివృద్ధి, శ్రేయస్సు నిండాలని ఆకాంక్షించారు.బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని, ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు మహాగణపతిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి బృందం మాజీ మంత్రులకు ఘనంగా స్వాగతం పలికింది. దర్శనం అనంతరం వారిని శాలువాతో సత్కరించి, బాలాపూర్ లడ్డూను ప్రసాదంగా అందజేశారు.



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా

# చిగురింత పారిజాత నరసింహారెడ్డి

### - బాలాపూర్ గడ్డ నుండి జిల్లా పీఠం వరకు
### - పార్టీకి అనుభవం - జిల్లాకు బలం
### - బాలాపూర్, మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆనందం



మహేశ్వరం, సెప్టెంబర్ 19,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాలాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి నియమితులయ్యారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఎంతో కాలంగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న పారిజాత నరసింహారెడ్డి కి డీసీసీ పీఠం దక్కడం సముచిత నిర్ణయమని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాలాపూర్ గడ్డ నుండి జిల్లా పీఠం వరకు

బాలాపూర్ గ్రామానికి చెందిన పారిజాత నరసింహారెడ్డి గారి రాజకీయ ప్రస్థానం సుదీర్ఘమైనది. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పనిచేసిన కాలంలో ఆమె అభివృద్ధి పనులకు పెద్దపీట వేశారు. క్రమశిక్షణ గల నాయకురాలిగా, ప్రజల్లో మమేకమయ్యే వ్యక్తిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది.గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి, ప్రజా సేవకే ప్రాధాన్యత ఇచ్చి, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె, మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముందుండే నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

పార్టీకి అనుభవం – జిల్లాకు బలం

రంగారెడ్డి జిల్లాలో 2018 నుండి చల్లా నర్సింహారెడ్డి డీసీసీగా కొనసాగుతున్న నేపథ్యంలో, కొత్త నాయకత్వం కోసం అధిష్టానం అనేక మందిని పరిశీలించింది. ఆ పోటీలో అనేక మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ, రాష్ట్ర స్థాయి నాయకత్వంతో ఉన్న సత్సంబంధాలు, క్షేత్ర స్థాయిలో ఉన్న పట్టు, మహిళా నాయకురాలిగా ఉన్న క్రేజ్ తో పారిజాత నరసింహారెడ్డి వైపే అధిష్టానం మొగ్గు చూపింది.

ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన నాయకురాలు అవసరం అనే ఆలోచనలో



భాగంగా ఈ నియామకం జరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఆమె నాయకత్వం ఎంతో దోహదపడుతుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బాలాపూర్, మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆనందం

తమ ప్రాంతానికి చెందిన బిడ్డ జిల్లా స్థాయి అత్యున్నత పదవిని చేపట్టడం పట్ల బాలాపూర్, బడంగ్ పేట్, మహేశ్వరం ప్రజలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టబోతున్న చిగురింత పారిజాత నరసింహారెడ్డి కి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆమె నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయం

# కందుకూరు జై భవాని వైన్స్‌లో భారీ అగ్నిప్రమాదం

### - 1.50 కోట్ల ఆస్తి నష్టం - షార్ట్ సర్క్యూట్ తోనే ప్రమాదం
### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కందుకూరు పోలీసులు




కందుకూరు, సెప్టెంబర్ 17 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఉన్న జై భవాని వైన్స్ షాపులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో వైన్స్ షాపు పూర్తిగా దగ్ధమైంది.

షార్ట్ సర్క్యూట్ తోనే ప్రమాదం

ఉదయం 7 గంటల నుంచి 7:30 గంటల మధ్య విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. షాపు లోపల మద్యం బాటిళ్లు, కార్టన్లు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి దట్టమైన పొగలు అలుముకున్నాయి. విషయం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే కందుకూరు పోలీసులు అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. ఉదయం 7:40 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది దాదాపు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే షాపులోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది.

రూ. 1.50 కోట్ల మేర నష్టం

ఈ వైన్స్ యజమాని నవీన్ గా తెలుస్తోంది. అక్కడ పనిచేసే విజయ్, శరత్ లు షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన వారిగా సమాచారం. ప్రమాద సమయంలో షాపులో సుమారు రూ. 1.50 కోట్ల విలువైన మద్యం స్టాక్ తో పాటు ఫర్నిచర్, ఫ్రిజ్‌లు, ఇతర విలువైన సామగ్రి ఉన్నట్లు యజమాని తెలిపారు. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.




# పాపన్నపేటలో ఎమ్మెల్యే రోహిత్‌రావు సుడిగాలి పర్యటన

### డాక్యా తండాలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభం

మెదక్ సెప్టెంబర్ 19 (ప్రజాకలం ప్రతినిధి) మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శనివారం పాపన్నపేట మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బోరుబావులను ప్రారంభించడంతో పాటు డాక్యా తండాలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా తాగునీరు, రహదారులు,డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు వారి సమస్యల





పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com